జనవరి 2, 3 తేదీల్లో

# జిల్లాలో ఇంటర్ మినిస్ట్రియల్ సెంట్రల్ టీం పర్యటన

**అన్ని ఏర్పాట్లు పక్కాగా పూర్తి చేయాలి**

**- జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ**



కాన్ఫరెన్స్ హాల్లో జనవరి 2, 3వ తేదీలలో జిల్లాలో ఇంటర్ మినిస్ట్రియల్ సెంట్రల్ టీం జిల్లా పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ (ఎఫ్.ఏ.సి) సమీక్షా సమావేశం

**అనంతపురము మేజర్ న్యూస్:** ఈ ఏడాది ఖరీఫ్ సీజన్లో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ప్రకటించిన కరువు మండలాలలో పర్యటించేందుకు, క్షేత్రస్థాయిలో పరిస్థితులను అంచనా వేయడానికి జనవరి 2, 3వ తేదీలలో జిల్లాలో ఇంటర్ మినిస్ట్రియల్ సెంట్రల్ టీం పర్యటన చేయనుందని జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ పేర్కొన్నారు. గురువారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ

03

18వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం | శ్రీ సత్యసాయి

శుక్రవారం | 27 డిసెంబర్ 2024 | పేజీలు 13

# కిల్ కిల్.. కిలాడీ!

## ఎలక్ట్రిషియన్ టూ హార్మోని అంతటా మోసమే..



అక్రమ సంపాదనలో ఘనుడు, మాయలు చేయడంలో మహా ముదురు. ఉన్నది లేనట్లుగా లేనిది ఉన్నట్లుగా కనికట్టు చేయడంలో కిల్ కిల్ కిల్ కిలాడి. చేసే పని ఎలక్ట్రిషియన్ అయితే అందులో వచ్చే ఆదాయం సరిపోలేదని అనుకున్నాడో ఏమో చేతి వృత్తితో హార్మోనిలోకి ప్రవేశించి, అక్కడ చేయాల్సిందం తా అక్కడి బిల్డర్తో చేతులు కలిపి చేసేసి తిమ్మిని బమ్మిని, బమ్మిని తిమ్మిగా చూపించి ప్రభుత్వ భూమిని సైతం ప్లాట్లు వేసి ఎందరికో పంగనామాలు పెట్టాడు. ఇందులో పొలిటికల్ నుండి, ప్రముఖ వైద్యులు ఆఖరికి కొందరు పోలీసులకు సైతం ప్లాట్లు, విల్లాలు ఎరవేసి ఆ పాపంలో వారిని భాగస్వాములు చేసిన విషయం అందరికీ 'మేజర్ న్యూస్' పాఠకులకు విదితమే. ఇది చాలదమ్మ అన్నట్లుగా చిన్నారుల ఫ్యాషన్ షో అంటూ మరో సరికొత్త మోసానికి పాల్పడుతున్నాడని తెలిసింది.

అనంతపురం క్రైమ్, మేజర్ న్యూస్

- సరికొత్త వసూళ్ల కోసం చిన్నారులతో చెలగాటం
- అనుమతులులేని ఆ ఫ్యాషన్ షోకు రూ.లక్షల్లో స్పాన్సర్స్‌కు ఎర
- నిద్రావస్థలో ఐసిడిఎస్, చైల్డ్ వెల్ఫేర్ ఉన్నతాధికారులు
- సోషల్ మీడియాలో వేలల్లో ఫాలోవర్స్ అంటూ మాయలు
- తీగ లాగితే ఆ ఫాలోవర్స్‌లో అంతా విదేశీయులే

**సినీ అతిథుల ఆహ్వానం పేరుతో అనంత జనానికి కుచ్చుటోపి**

02

**ఆ వివరాలను ఒకసారి పరిశీలిస్తే..**

చిన్నారులతో ఫ్యాషన్ షో చెప్పేందుకు మాకే సిగ్గు అవుతుంది. ఇందులో పాల్గొనేందుకు కూడా మళ్లీ ఎంట్రెన్స్ టికెట్. ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా ఐసిడిఎస్, చైల్డ్ వెల్ఫేర్ ఉన్నతాధికారులకు సమాచారం తెలియకుండా తమకు సోషల్ మీడియాలో వేలల్లో లక్షల్లో ఫాలోవర్స్ ఉన్నారంటూ ఓ సంస్థ మరికొందరు స్పాన్సర్స్ ను చూపుతూ ద బిగ్గెస్ట్ కిడ్స్ ఫ్యాషన్ షో అనేలా అనంతపురంలో ఈనెల 29న ఆర్ కన్వెన్షన్ హాల్లో చిన్నారులకు చిట్టి పొట్టి డ్రెస్సులు వేసి నిర్వహిస్తుండట ఫ్యాషన్ షో 20 24. దేశానికి సంబంధంలేని విదేశీయులను సైతం సోషల్ మీడియాలో తన ఫాలోవర్స్ అని చెప్పుకునే ఆ మహానుభావుడు ఈ ఫ్యాషన్ షో కి ఫిలిమ్ అసోసియేట్ డైరెక్టర్ సతీష్ అద్దాల, మిస్ ఆంధ్ర అయేషా, ఎం ఆర్ ఎస్ ఆంధ్ర రన్నరప్ శిరీషాలను ఈ ఫ్యాషన్ షోకు అతిథులుగా ఆహ్వానిస్తున్నామంటూ ఈ కిల్ కిల్ కిలాడి భారీ వసూళ్ల పర్వానికి



## రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేయండి

**పౌరసరఫరాల అధికారులతో ఎమ్మెల్యే కాలవ**

04



## బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం

**- ఎస్పీ వి.రత్న**

08

**శ్రీ సత్యసాయి జిల్లాలో బాల్యవివాహాలు నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు.**



## అంతర్రాష్ట్ర దొంగల అరెస్టు

**రూ.12.14లక్షల విలువ చేసే 15 ద్విచక్ర వాహనాలు, 27 గ్రాముల బంగారు స్వాధీనం**

**ఇద్దరు అంతర్రాష్ట్ర దొంగలను అరెస్టు చేసిన కసాపురం పోలీసులు**

**వీరిలో ఒకరు పాత నేరస్తుడు..**

**గుంతకల్లు డిఎస్పీ ఏ శ్రీనివాస్**

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణం మస్తాన్‌కు పేటకు చెందిన బి రఘు, ఉమా మహేశ్వర్ నగర్‌కు చెందిన షేక్ మస్తాన్ వలి అను ఇద్దరు అంతర్రాష్ట్ర దొంగలను బుధవారం కసాపురం పోలీసులు అరెస్టు చేయడం జరిగింది. అలాగే రూ. 12.14లక్షల విలువ చేసే 15ద్విచక్ర వాహనాలు, 27గ్రాముల బంగారం స్వాధీనం చేసుకోవడం జరిగింది. పూర్తి వివరాలు ఇలా... జిల్లా ఎస్పీ పి జగదీష్ ఆదేశాలతో గుంతకల్లు డిఎస్పీ ఏ శ్రీనివాస్ వివరాలు వెల్లడించారు. రఘు, మస్తాన్ ఇద్దరు తాగుడు, తదితర వ్యసనాలకు బానిసై వారికి వచ్చే సంపాదన చెడు వ్యసనాలకు

మిగతా 3లో

సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో సెక్యూరిటీల నిర్వాకం

**చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు**

**పర్యవేక్షణ గాలికి వదిలేశారు**

**పట్టించుకునే వారు కరువయ్యారు**



**ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి అనుబంధంగా కొనసాగుతున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో సెక్యూరిటీ సిబ్బంది మద్యం మత్తులో తూగుతున్నారు..**

# మద్యం మత్తులో తూగుతున్నారు..!

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ఇక్కడ వైద్యం మాత్రమే అందుతుందనేది చాలా తప్పు.. ఎందుకంటే ఇక్కడ ఇటీవల విధులు నిర్వహించే ఓ సెక్యూరిటీ సూపర్వైజర్ తన నిర్వాకంతో ఏకంగా బయోమెడికల్ ఇంజనీర్ పై దాడికి పాల్పడిన సంఘటనకు సంబంధించి అనేక ఫిర్యాదులు అందడంతో అతనిని ఏకంగా సస్పెండ్ చేశారు. అయితే దీనిపై విభిన్నమైన ఆరోపణలు రావడంతో సెక్యూరిటీ సిబ్బంది అక్కడ చేసే నిర్వాకాలు.. ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. అక్కడికి వచ్చే రోగులతో వారు వ్యవహరించే తీరుపై కూడా తీవ్రమైన విమర్శలు వచ్చిన నేపథ్యంలో నేటి దినపత్రిక సూర్య వరుస కథనాలను ప్రచురించింది. అతనిని కేవలం సస్పెండ్ చేసి చేతులు దులుపుకున్న యాజమాన్యం అక్కడి పర్యవేక్షణను పూర్తిగా గాలికి వదిలేస్తారు. దీంతో సెక్యూరిటీ సిబ్బంది మధ్యాహ్నం రెండు దాటిన తర్వాత మద్యం మత్తులో తూగుతున్నారని తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇక రాత్రి విధులు చెప్పకనే చెప్పలేమని తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఆసుపత్రికి కంటికి రెప్పలు గా కాపాడవలసిన సెక్యూరిటీ సిబ్బంది ఇలా మద్యం మత్తులో

మిగతా 2లో

**పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులకు ప్రణాళికా బద్ధంగా**

## శారీరక దారుఢ్య పరీక్షలు

**జిల్లా ఎస్పీ పి.జగదీష్**



**పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగ అభ్యర్థులకు ఈనెల 30 నుంచి జనవరి 17 వరకు స్థానిక నీలం సంజీవరెడ్డి మైదానంలో పరీక్షలు**

**పురుష అభ్యర్థులు 5242, మహిళా అభ్యర్థులు 1237 మొత్తం 6,479 మంది పరీక్షలకు హాజరుకానున్నారు**

**ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు ఒక సెట్ జిరాక్సు కాపీలు అభ్యర్థులు వెంట తీసుకురావాలి**

**జిల్లాలోని పోలీసు అధికారులు, జిల్లా పోలీసు కార్యాలయం, ఐ.టి.కోర్ టీం సిబ్బందితో ప్రత్యేక సమావేశం**

**ఎలాంటి పొరపాట్లు లేకుండా ఏర్పాట్లు, నిర్వహణ చేపట్టేలా ఎస్పీ దిశానిర్దేశం**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులకు (స్టైపెండరీ) శారీరక దారుఢ్య పరీక్షలు జిల్లాలో ప్రణాళికాబద్ధంగా, సమర్థవంతంగా నిర్వహిద్దామని జిల్లా ఎస్పీ పి.జగదీష్ పిలుపునిచ్చారు. జిల్లాలోని పోలీసు అధికారులు, జిల్లా పోలీసు కార్యాలయం, ఐ.టి.కోర్ టీం సిబ్బందితో ఆయన గురువారం స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో సమావేశమయ్యారు. పరీక్షల నిర్వహణ-సిబ్బంది బాధ్యతలుపై ఎస్పీ దిశానిర్దేశం చేశారు.

మిగతా 2లో

## ఆటో అదుపుతప్పి బాలుడి మృతి

### దైవ దర్శనం కోసం వెళ్తూ ఘటన



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : దైవ దర్శనం కోసం వెళ్తూ హీరేహాళ్ మండ లంలోని కల్యం గ్రామ శివారులో ఆటో ఓ మలుపు వద్ద అదుపుతప్పి ఓ బాలుడు మృతి చెందిన ఘటన గురువారం ఉదయం చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు కర్ణాటక రాష్ట్రంలోనే మొలకమూరు తాలూకా కొండనల్లి గ్రామానికి చెందిన ఓ కుటుంబం, మండలంలోని పులకుర్తి గ్రామంలో తమ బంధువులను పిలుచుకునే వెళ్లాలని బయలుదేరిన క్రమంలో మండలంలోని కల్యం గ్రామ శివారులోకి ఆటో రాగానే మలుపు వద్ద ఆటో బోల్తా పడింది. ఈ ఘటనలో జగదీష్(12) దుర్మరణం చెందారు. బాలుడు మృతితో బాధిత కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ ఘటనపై ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ బాధ్యతల స్వీకరణ



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ గా మల్లికార్జున రెడ్డి గురువారం స్థానిక ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో బాధ్య తలను స్వీకరించారు. ప్రొద్దుటూరు కు చెందిన ఆయన నంద్యాల ఆర్డీవో (డిప్యూటీ కలెక్టర్) గా పని చేస్తున్న ఆయనను ఇటీవల నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి అడ్మినిస్ట్రేటర్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అందించిన ఉత్తర్వుల మేరకు ఆయన బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఆయన ఆసుపత్రిలోని వివిధ విభా గాలను పరిశీలించారు. రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు.

### పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులకు ప్రణాళికా బద్ధంగా

## శారీరక దారుఢ్య పరీక్షలు

▸▸ మొదటి పేజీ తరువాయి

ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... ఈనెల 30 తేదీ నుండీ జనవరి 17 వ తేదీ వరకు స్థానిక నీలం సంజీవరెడ్డి మైదానంలో అభ్యర్థులకు ఫిజికల్ మెజర్మెంట్ ,ఎఫిషియన్సీ పరీక్షలు నిర్వహిస్తామన్నారు. పురుష అభ్యర్థులు 5242, మహిళా అభ్యర్థులు 1237 మొత్తం కలిపి 6,479 మంది పరీక్షలకు హాజరుకానున్నారు. సర్టిఫికెట్ల వెరిఫికేషన్ మొదలు... బయోమెట్రిక్ అథెంటికేషన్ , ఫిజికల్ మెజర్మెంట్ పరీక్షలు, ఆర్ ఎఫ్ ఐ డి ట్యాగుల పంపిణీ, ఫిజికల్ ఎఫిషియన్సీ పరీక్షలు( 1600 మీటర్లు, 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్ ), వెరిఫికేషన్ - 2 (స్పెషల్ బెన్ఫిట్స్, లోకల్ స్టేటస్), రిజల్ట్ కౌంటర్ వరకు అంచెలంచెలుగా సమగ్రంగా విధులు నిర్వర్తించేలా అవగాహన చేశారు. అభ్యర్థులు ఆయా తేదీల్లో నిర్దేశిత సమయంలోనే చేరుకోవాలని... ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు ఒక సెట్ జిరాక్సు కాపీలు వెంట తీసుకు రావాలన్నారు. ఈకార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాజ్ బాషా, డీఎస్పీలు శ్రీనివాసరావు, వెంకటేష్, రవిబాబు, శ్రీనివాస్, రామకృష్ణుడు, నీలకంఠేశ్వర్ రెడ్డి (ఏ.ఆర్), జిల్లా పోలీసు కార్యాలయం పరిపాలనాధి కారి రఘురాం నాయక్, సంబంధిత రిక్రూట్మెంట్ విభాగం క్లర్క్ నందకుమార్, సి.ఐలు కనుమూరి సాయినాథ్, జయపాల్ రెడ్డి, షేక్ జాకీర్, ఆర్ఐలు రెడ్డెప్పరెడ్డి, మధు, పలువురు జిల్లా పోలీసు కార్యాలయం సిబ్బంది, ఐ.టి కోర్ టీం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### నూతన వధూవరులను ఆశీర్వదించిన కూడేరు మాజీ ఎంపీపీ కురుగుంట బ్రహ్మయ్య



కూడేరు, మేజర్ న్యూస్ : కూడేరు మండలం కేంద్రంలోని శ్రీ సంగమేశ్వర స్వామి ఆలయంలో గురువారం జరిగిన అరవకూరు గ్రామం మహిళ టిడిపి నాయకురాలు సంగమ్మ కుమారుడు కనగానిపల్లి రాము కూతురు మనీషా పెళ్లి వివాహానికి, కరుట్లపల్లి జెర్రిపోతుల నరసింహులు కుమార్తె వివాహానికి కూడేరు మాజీ ఎంపీపీ కు రుగుంట బ్రహ్మయ్య హాజరై నూతన వధువరులను ఆశీర్వదించాడు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం అధ్యక్షుడు బాటా వెంకటేష్, కూడేరు మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు కురుగుంట ప్రసాద్, కమ్మూరు మాజీ సర్పంచ్ పెనకచర్ల ఎర్రి స్వామి, కణంపల్లి సంగప్ప, మైనార్టీ నాయకుడు జిలాన్ భాష, ఎర్రి స్వామి ఈశ్వరయ్య చిన్న ఓబన్న శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులు వ్యసనాలకు

# దూరంగా ఉండాలి

### ఉరవకొండ అర్బన్ ఎస్ఐ జనార్ధన్ నాయుడు

ఉరవకొండ, మేజర్ న్యూస్ : విద్యార్థులు వ్యసనాలకు దూరంగా ఉండాలని, డ్రగ్స్, మత్తు పదార్థాలు సేవించడం లాంటి చెడు మార్గాల వైపు వెళ్లి తమ బంగారు భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దని ఉరవకొండ అర్బన్ ఎస్ఐ జనార్దన్ నాయుడు తెలిపారు. గురువారం పట్టణంలోని జిల్లా పరిషత్ (సెంట్రల్) ఉన్నత పాఠశాల విద్యార్థులకు అర్బన్ ఎస్ఐ జనార్ధన్ నాయుడు చెడు వ్యసనాలు వద్దు చదివే ముద్దు అన్న అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు డ్రగ్స్, ఈవ్‌టీజింగ్, సైబర్ క్రైమ్ లాంటి దురలవాట్లకు ఆకర్షితులు కాకుండా కేవలం చదువుపై మాత్రమే దృష్టి పెట్టాలని సూచించారు. ఇలాంటి చర్యలకు పాల్పడితే చట్టం దృష్టిలో నేరస్తులు అవుతారని చెప్పారు. ఎలాంటి లైసెన్సు లేకుండా విద్యార్థులు ద్విచక్ర వాహనాలు నడపడం నేరమని, వీలైనంత ద్విచక్ర వాహనాలకు దూరంగా



ఉండాలని, రోడ్డు భద్రతా చర్యలు పాటించాలని దిశా నిర్దేశం చేశారు. విద్యార్థినులు నిర్దేశిత వయస్సు లోపు పెళ్లిళ్లు చేసుకోకూడదని, బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని తెలిపారు. విద్యార్థులు టీవీలకు, మొబైల్ ఫోన్లకు అతుక్కోకుండా కేవలం తమ చదువులపై ధ్యాస ఉంచాలని గుర్తు చేశారు. ఉపాధ్యాయుల బోధనపై దృష్టి పెట్టి బాగా చదువుకోవాలని, ఉన్నత స్థాయికి ఎదిగి పాఠశాలకు, తమ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో తూగుతున్నారు

▸▸ మొదటి పేజీ తరువాయి



తోగుతూ తమ విధులకు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు.

### పట్టించుకోని ఉన్నతాధికారులు

సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో సెక్యూరిటీ వ్యవహారం రోజురోజుకు తీవ్రమైన విమర్శలు వస్తున్న నేపథ్యంలో కనీస పర్యవేక్షణను అధికారులు చేయకపోవడంతో ఇలాంటి దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొంది. అక్కడ విధులు నిర్వహించే అధికారులు కేవలం చుట్టపు చూపుగా మాత్రమే వస్తు అక్కడ జరిగే తంతు తమకెందుకు అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు అంటూ విమర్శిస్తున్నారు. ఇటీవల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి సంబంధించి అనేకమైన ఆరోపణలు పెద్ద ఎత్తున వెలువెత్తాయి. పర్యవేక్షించాల్సిన అధికారులు కేవలం ఉదయం రెండు గంటలసేపు ఉండి నగరంలోని వివిధ ప్రైవేటు ఆసుపత్రులలో విధులు నిర్వహిస్తున్నారని లేకపోతే తమ క్లినిక్ కు వెళ్తున్నారంటూ తీవ్రమైన విమర్శలు వినిపిస్తున్నాయి. ఏకంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి అనంతపురం నగరానికి అతి చేరువలో ఉన్న ధర్మవరం నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న నేపథ్యంలో అనంతపురం నగరంలో ఇలాంటి దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొనడంపై తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కనీసం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో సెక్యూరిటీ సిబ్బంది ఇంజనీర్ పై దాడి చేసిన సూర్య కథనం ప్రచురించితే తప్ప పట్టించుకునే నాథులే కరువయ్యారు. పర్యవేక్షించాల్సిన అధికారులు తమ నిద్రావస్థను వీడి ఇలాంటి దౌర్భాగ్య పరిస్థితి పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## కిల్ కిల్..కిలాడి!!

▸▸ మొదటి పేజీ తరువాయి

శ్రీకారం చుట్టాడని తెలిసింది. ఈ షోకి ఆయన ప్రదర్శిస్తున్న స్పాన్సర్స్‌ను చూస్తే ఎవరికైనా దిమ్మతిరిగి మైండ్ బ్లాక్ కావాల్సిందే. ఒక ఎలక్ట్రిషియన్ పని చేసుకునే వ్యక్తి దేశంలోనే ఎక్కడా లేని విధంగా అది కూడా ప్రభుత్వానికి తెలియకుండా అనధికారికంగా, పోలీసు అధికారులను కూడా అయోమయంలో పడేసేలా ఈ ఫ్యాషన్ షో నిర్వహి స్తున్నారంటే ఎవరికైనా ఆశ్చర్యం కలగక మానదు.

### నిద్రావస్థలో ఐసిడిఎస్, చైల్డ్ వెల్ఫేర్

మేము చిన్నారుల కోసమే ఉన్నాం, వారి శ్రేయస్సు భవిష్యత్తు మా లక్ష్యమని చెప్పుకుని నిత్యం మీడియా సోషల్ మీడియాలో కనిపించే ఐసిడిఎస్ చైల్డ్ వెల్ఫేర్ అధికారులకు ఈ చిన్నారుల ఫ్యాషన్ షో విషయం తెలుసా లేక తెలియదా.. లేక నటిస్తున్నారా సభ్య సమాజానికి ఏం సంకేతం ఇవ్వాలని చిన్నారులతో చిట్టి పొట్టి డ్రస్సులు వేసే ఫ్యాషన్ షో నిర్వహిస్తుంటే అటువైపు దృష్టి సారించలేదో అంతు పట్టకుండా ఉంది. లేక అందరిలాగే ఆ కిల్ కిల్ కిల్ కిలాడి మాయలో పడిపోయి అటువైపు దృష్టి సారించలేదా అన్నది కూడా అనుమానం వ్యక్తం అవుతున్నది. ఇదంతా ఒక ఎత్తు అయితే అత్యంత విశ్వసనీయ వర్గాలు అందించిన సమాచారం మేరకు ఇందులో పెద్ద గోల్మాల్ దాగి ఉందని తెలిసింది. అనంతనగరంలోని ఓ ప్రైవేట్ పాఠశాల కేంద్రంగా హార్మోనిసిటికీ లింకులు కలుపుతూ అతిపెద్ద నేరమైన ఈ చిన్నారుల ఫ్యాషన్ షోకు పై వారంతా స్పాన్సర్స్ గా నిలవడం, జిల్లా ఉన్నత అధికారులు, సాంఘిక సంక్షేమ శాఖ మాత్యులు సవితమ్మ పిల్లల భవిష్యత్తుపై ఎంతో శ్రద్ధ కనబరుస్తున్నారు, ఎక్కడైనా పిల్లలపైన సంఘటనలు జరిగిన వెంటనే స్పందిస్తారు, పిల్లల భవిష్యత్తు రక్షణగా పటిష్ట చర్యలు తీసుకునే, మన బీసీ మంత్రివర్యులు ఈ ఫ్యాషన్ షో పై ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాల్సింది. ఈ ఫ్యాషన్ షోకు సంబంధించిన మరింత సమాచారాన్ని మరో కథనంలో 'మేజర్ న్యూస్' వివరించే ప్రయత్నం చేస్తుంది.

## శ్రీ సద్గురు నారాయణార్యారూడ స్వామి ఆరాధనలో జిల్లాస్థాయి భజన పోటీలు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని విరుపాపల్లి గ్రామంలో వెలసిన సద్గురు నారాయణార్యరూడ స్వామి వారి 51వ ఆరాధన రథోత్సవ ఉత్సవాలు బుధవారం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాత్రి తొమ్మిది గంటలకు జిల్లాస్థాయి భజన పోటీలు నిర్వహించారు. జిల్లా నుంచి భజన బృందాలు భజన పోటీల్లో పాల్గొనడం జరిగిందని ఈ భజన పోటీలలో న్యాయ నిర్ణయితలు భక్తి గీతాలు భజన కార్యక్రమంలో బాగాపాడిన నాలుగు భజన బృందాలు ఎన్నుకొని వారికి బహుమతులు అందించడం జరిగింది. ఈ బహుమతులు అందించిన దాతలు జెడ్పిటిసి మమత భర్త త్రిలోక్ రెడ్డి అని. ఈ బహుమతులు ఆలయ కమిటీ సభ్యులు వారి చేతుల మీదుగా మొదటి బహుమతి ఆత్మకూరు మండలం తలుపుల గ్రామం చెందిన భజన మండలికి రూ.5వేలు, ద్వితీయ బహుమతి బెలుగుప్ప మండలం ఆవులన్న గ్రామానికి చెందిన భజన మండలి రూ.4వేలు, తృతీయ బహుమతి కనేకల్ మండలం హానకనహల్ గ్రామానికి చెందిన భజన మండలి రూ.3వేలు, నాలుగువ బహుమతి బెలుగుప్ప మండలం శిర్పి గ్రామానికి చెందిన భజన మండలి రూ.2వేలు బహుమతులు అందించడం జరిగిందన్నారు. ఈ భజన పోటీలు కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు, ప్రజలు పాల్గొన్నారు. వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## ఘనంగా రామ్‌రాజ్ వస్త్ర దుకాణం ప్రారంభం



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : స్థానిక పట్టణంలో గురువారం రామ్‌రాజ్ కాటన్ కంపెనీ కొత్త షోరూమ్‌ని మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు చేతుల మీదుగా ప్రారంభించారు. మొదటి కొనుగోలు విసి ఆభరణాలు ప్రొప్రైటర్లు ఎంకె అర్జున్ సింధు కొనుగోలు చేశారు. రామ్ రాజ్ కాటన్ వ్యవస్థాపకుడు మరియు చైర్మన్ కెఆర్ నాగరాజన్ సభకు ఘనస్వాగతం పలికారు. ప్రారంభోత్సవం కార్యక్రమంలో ఎస్‌జిఎం రామకృష్ణ ప్రాజెక్ట్ హెడ్ కన్నన్ జోనల్ మేనేజర్ శ్రీనివాస్ ఏరియా మేనేజర్ ఉదయ భాస్కర్ క్లస్టర్ మేనేజర్ రాకేష్ పాల్గొన్నారు.ఈ సంధర్భంగా రాకేష్ మాట్లాడుతూ రామ్‌రాజ్ యొక్క మృదువైన కాటన్ యొక్క చొక్కాలు మరియు ధోతీలను ధరించడం నిజంగా కనులకు విందుగా ఉంటుంది. సంప్రదాయం, సంస్కృతిని కాపాడుకోవాలనే తపనతో ఉన్న ఈ సంస్థ అన్ని ముఖ్యమైన కేంద్రాల్లో షోరూమ్‌లను ప్రారంభించడం జరిగిందన్నారు.శ్రీలంక, సింగపూర్, మలేషియా మరియు ఇతర దేశాలకు దాని ఉత్పత్తులను ఎగుమతి చేస్తుంది. బాక్టీరియల్ మరియు వైరల్ ఇన్ఫెక్షన్ల నురక్షించడానికి రామ్‌రాజ్ కొత్తగా యాంటీ బాక్టీరియల్ ధోతీలను పరిచయం చేసింది. అన్ని ఉత్పత్తులు. రాంరాజ్ కాటన్ మృదువైన కాటన్ బట్టల వస్త్రంతో తయారు చేయబడింది. వీటిని టెక్స్‌టైల్స్‌లో నిపుణులు డిజైన్ చేసి విక్రయిస్తారు. ధోతీలు, చొక్కాలు, బనియన్లు దక్షిణ భారతదేశంలోనే కాకుండా ఉత్తర భారతదేశం మరియు బయటి రాష్ట్రాల్లో కూడా అమ్ముడవుతాయి. దేశవ్యాప్తంగా ధోతీల విక్రయాల్లో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న ఏకైక సంస్థ రామ్‌రాజ్ కాటన్ అనే విషయం అందరికీ తెలిసిందేఅని తెలిపారు. రామ్‌రాజ్ కాటన్ తన వినియోగదారులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ చార్జీల బాదుడుపై వైఎస్సార్‌సిపి పోరు బాట ర్యాలీకు తరలిరండి

## కూడేరు మండల పార్టీ అధ్యక్షులు బై రెడ్డి రాంచంద్రారెడ్డి పిలుపు

**కూడేరు, మేజర్ న్యూస్ :** ఉరవకొండ నియోజకవర్గంలో బుధవారం మాజీ యం ఎల్ ఏ వై విశ్వేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో జరిగే కరెంటు ఛార్జిల బాదుడు పై, వైఎస్ఆర్‌సిపి పోరు బాట ర్యాలీ కు శుక్రవారం ఉదయం 9.30 గంటలకు గురు గాత్రి కల్యాణ మండపం నుండి విద్యుత్ ఆఫీస్ వరకు జరిగే ర్యాలీ కి కూడేరు మండల వైఎస్ఆర్‌సిపి నాయకులు, మండల ఎంపిపి, ఎంపీటీసీ, జడ్పీటీసీ, వై ఎస్ ఆర్ సీపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమంను జయప్రదం చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా రాంచంద్రారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల్లోనే 15 వేల కోట్ల విద్యుత్



ఛార్జీల బాదుడు గృహ వినియోగదారులకు 55% పైగా బాదుడు ఎస్సీ ఎస్టీలకు వైయస్ జగన్ హయాంలో 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కు తిలోదకాలు అద్దారని విద్యుత్ డిమాండ్ తగ్గినా తప్పని విద్యుత్ కోతలు తప్పడం లేదని శీతాకాలంలోనూ విద్యుత్ ఛార్జీల బాదుడుతో కూటమి ప్రభుత్వం ప్రజలకి చెమటలు పట్టిస్తున్నాని, గతంలో రూ.150-200 కూడా దాటని ఇంటికి కూడా ఇప్పుడు ఏకంగా రూ.5 వేలు బిల్లు వస్తున్నాయి అని, చలికి విద్యుత్ వాడకం తగ్గినా భారీగా కరెంట్ బిల్లు రావడంతో ప్రజలు బెంబేలు ఎత్తు తున్నారన్నారు. విద్యుత్ ఛార్జీలు పెంచనని చెప్పి 6 నెలల్లోనే మోయలేని భారం మోపిన నారా చంద్రబాబు నాడు రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని తెలిపారు.

# అంతర్రాష్ట్ర దొంగల అరెస్టు

▸▸ మొదటి పేజీ తరువాయి

ఏమాత్రం సరిపడేదికాదని, ఇళ్ల ముందు పార్క్ చేసినవి, దేవాలయాల వద్ద నిలిపిన వాహనాలను టార్గెట్ చేసుకుని ఇద్దరు చోరీలకు పాల్పడ్డారన్నారు. గత కొన్నాళ్లుగా గుంతకల్లు ఒన్ టౌన్, టూటౌన్ మరియు కసాపురం పోలీసు స్టేషన్ల పరిధుల్లో రాత్రిళ్లు దొంగతనాలు చేశారు. అంతేకాకుండా కర్నాటక రాష్ట్రం బళ్లారిలోని గాంధీనగర్ పోలీసు స్టేషన్ పరిధిలో టూవీలర్ ఎత్తుకెళ్లారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పిజగదీష్ ఆదేశాల మేరకు టూవీలర్ల చోరులపై కసాపురం పోలీసులు నిఘా వేశామని, పక్కా రాబడిన సమాచారం తో గుంతకల్లు రూరల్ సిఐ ప్రవీణ్ కుమార్ ల పర్యవేక్షణలో కసాపురం ఎస్సై వెంకటస్వామి ఆయన సిబ్బంది బృందంగా వెళ్లి గుంతకల్లులోని శ్రీ శంకరానంద డిగ్రీ కాలేజి వెనుక వైపున రఘును అరెస్ట్ చేసి, ఇతని నుండీ 14 టూవీలర్లను రికవరీ చేశామన్నారు. అలాగే కసాపురంలో మస్తాన్‌వలి అరెస్టు చేసి టూవీలర్, 27 గ్రాముల బంగారాన్ని సీజ్ చేశారు. ఇతడు పాల్పడిన ఆరు దొంగతనం కేసులను పోలీసులు ఛేదించడం జరిగింది.

**జిల్లా ఎస్పీ అభినందన :** ఒకవైపు టూవీలర్ చోరీలు, ఇంకోవైపు హౌస్ బ్రేకింగ్ లకు పాల్పడిన ఇద్దరు అంతర్రాష్ట్ర దొంగలను చాకచక్యంగా పట్టుకున్న గుంతకల్లు డీఎస్పీ ఏ శ్రీనివాస్, గుంతకల్లు రూరల్ సి.ఐ ప్రవీణ్ కుమార్ ల పర్యవేక్షణలో కసాపురం ఎస్సై వెంకటస్వామి, హెడ్ కానిస్టేబుల్ సుంకన్న, కానిస్టేబుళ్లు జాఫర్, కిషోర్ కుమార్, రాఘవేంద్ర, నాగేశ్వర్ రావ్, భూపతి, అంజి, నూర్ మహమ్మద్ మరియు మిగతా సిబ్బందిని జిల్లా ఎస్పీ పి జగదీష్ అభినందించారు.

# క్రిస్మస్ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే కాపు



రాయదుర్గం, మేజర్ న్యూస్: రాయదుర్గం పట్టణంలో క్రిస్మస్ పర్వదిన వేడుకలను పురస్కరించుకొని శ్రీ వైజాగ్ రవి మరియు శ్రీమతి వైజాగ్ రిబ్కా నివాసంలో గురువారం జరిగిన క్రిస్మస్ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి పాల్గొన్నారు. వారు ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి స్వీట్లు తినిపించి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తేనేటి విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గుమ్మగట్ట వైఎస్సార్ సీపీ జడ్పీటీసీ టెంకాయల మహేష్, డాక్టర్ మల్లి ,లారీ బుజ్జి , వాల్మీకి ఓబ నాగరాజు, వాల్మీకి పవన్ , వాల్మీకి పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# లారీ, ద్విచక్ర వాహనం ఢీ

## ఇద్దరికి తీవ్ర గాయాలు

బెలుగుప్ప,మేజర్ న్యూస్: మండల పరిధిలోని నరసాపురం గ్రామం వద్ద




లారీ ,ద్విచక్రవాహనం ఢీకొనడంతో ఇద్దరికీ తీవ్రగాయాలు అయిన సంఘటన గురువారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు మేరకు సెట్టూరు గ్రామానికి చెందిన హరిజన దుర్గష్ ,భారతి భార్య భర్తలు, దుర్గేష్ అత్తగారి గ్రామమైన నరసాపురం వెళ్లి తిరుగు ప్రయాణంలో నరసాపురం సమీపంలో లారీ, ద్విచక్ర వాహనం ఢీకొనడంతో ద్విచక్ర వాహనంలో పోతున్న భార్యాభర్తలు ఇద్దరికీ తీవ్ర రక్త గాయాలవడంతో వారిని 108లో కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, మెరుగైన చికిత్స కోసం అనంతపురం ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించినట్లు పోలీసులు తెలిపారు

# జనవరి 2, 3 తేదీలలో జిల్లాలో ఇంటర్ మినిస్ట్రియల్ సెంట్రల్ టీం పర్యటన

▸▸ మొదటి పేజీ తరువాయి

నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఖరీఫ్-2024లో వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో 7 మండలాలను కరువు ప్రభావిత ప్రాంతాలుగా ప్రకటించడం జరిగిందన్నారు. జిల్లాలోని అనంతపురం, నార్పల, బుక్కరాయసముద్రం, రాప్తాడు, గార్లదిన్నె, యాడికి, విడపనకల్లు మండలాలను కరువు మండలాలుగా ప్రకటించగా, కరువు సమయంలో పరిస్థితిని అంచనా వేయడానికి ఇంటర్ మినిస్ట్రియల్ సెంట్రల్ టీం జిల్లాలో రెండు రోజులపాటు పర్యటించనుందని తెలిపారు. ఇంటర్ మినిస్ట్రియల్ సెంట్రల్ టీం పర్యటన నేపథ్యంలో వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ఇందుకోసం ఆయా శాఖల అధికారులు అన్ని విధాల సన్నద్ధం కావాలన్నారు. కేంద్ర బృందం పర్యటన నేపథ్యంలో వసతి, వాహనాలు ఏర్పాటు, నోట్స్ సిద్ధం చేయడం చేయాలని, ఫొటోస్ ద్వారా కరువు పరిస్థితిని చూపించడం, ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం, వర్షపాతం, తదితర అన్ని రకాల వివరాలు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. కేంద్ర బృందం క్షేత్రస్థాయి పర్యటన నేపథ్యంలో పోలీస్ సెక్యూరిటీ ఏర్పాట్లు, రూట్ మ్యాప్ తయారు చేయాలన్నారు. కరువు మండలాల్లో తాగునీటి సమస్యలు ఉంటే వారికి చూపించాలని, జల్ జీవన్ మిషన్ పనులు, ఉపాధి హామీ కింద లేబర్ బడ్జెట్ తయారీ, పనుల కల్పన, భూగర్భ జలాల పరిస్థితి తదితర వివరాలు అన్ని సిద్ధంగా ఉంచుకోవాలని, రెండు రోజుల్లోగా ఇందుకు సంబంధించిన పిపిటి తయారు చేయాలన్నారు. ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి కేంద్ర బృందం పర్యటనను విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్‌ఓ ఏ.మాలోల, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, సిపిఓ అశోక్ కుమార్, డ్వామా పిడి సలీం భాష, ఏపీఎంఐపి పీడీ రఘునాథరెడ్డి, హార్టికల్చర్ డిడి నరసింహారావు, డిపిఎం ఆనంద్, ఐసిడిఎస్ పిడి వనజ అక్కమ్మ, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్‌ఈ సంపత్ కుమార్, డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, హెచ్.ఎల్.సి ఎస్‌ఈ రాజశేఖర్, గ్రౌండ్ వాటర్ ఎడి జయరామిరెడ్డి, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర హోం మంత్రిని బర్తరఫ్ చేయాలి

## యువజన కాంగ్రెస్ అధ్యక్షుడి డిమాండ్

## అంబేద్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తులతో నిరసన



రాయదుర్గం ,మేజర్ న్యూస్: భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ అంబేద్కర్ గురించి అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి అమిత్ షాను ప్రభుత్వం నుండి వెంటనే బర్తరఫ్ చేయాలని యువజన కాంగ్రెస్ మరియు ఎన్ఎస్ యూఐ అధ్యక్షులు ఊరువాకిలి అనిల్ కుమార్ డిమాండ్ చేశారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యాఖ్యలను నిరసిస్తూ పార్టీ నాయకులతో కలిసి ఆయన పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద గురువారం సాయంత్రం కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన రాజ్యాంగం ద్వారా భారతదేశ ప్రజాస్వామ్య పాలనకు బాటలు వేసిన అంబేద్కర్ గురించి అనుచితంగా మాట్లాడే నైతిక అర్హత హోంమంత్రి అమిత్‌షాకు లేదన్నారు. ఆయనను తక్షణం మంత్రివర్గం నుంచి తొలగించాల్సిన ప్రధాని మోదీ... అందుకు భిన్నంగా వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. ప్రధాని మోదీ, అమిత్‌షాకు రాజ్యాంగంపై నమ్మకం లేదని ఆరోపించారు. అమిత్‌షాకు మద్దతుగా పీఎం మోదీ ఎందుకు మాట్లాడుతున్నారో దేశ ప్రజలు గమనిస్తున్నారని , తగిన సమయంలో బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. అమిత్ షా భారతజాతికి మరియు అంబేద్కర్ కు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బి. లాలు, అయూబ్, విష్ణు, హేమాద్రి, చరణ్ , బొమ్మలింగ, చిన్న, వంశీ, శివానంద తదితరులు పాల్గొన్నారు.

# రెండు రోజుల పాటు తాగునీరు బంద్

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** రాయదుర్గం పట్టణానికి తాగునీరు అందించే పైపులైన్ కు టి.వీరాపురం ఫారెస్టు లో లీకేజీ ఏర్పడడం తో రెండు రోజుల పాటు తాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని మున్సిపల్ కమిషనర్ దివాకర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. కావున పట్టణ ప్రజలు సహకరించాలని కోరారు. అలాగే నీటిని పొదుపు గా వినియోగించుకోవాలని ఆయన సూచించారు.

# నిరసన కార్యక్రమం విజయవంతం చేయడానికి తరలిన గుంతకల్లు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిల రెడ్డి ఆదేశాల మేరకు అనంతపురం జిల్లా అధ్యక్షులు వై మధుసూదన్ రెడ్డి పిలుపుతో అనంతపురం జిల్లాలో బుధ వారం జరిగే కార్యక్రమం నిరసన కార్యక్రమం విజయవంతం చేయడానికి గుంతకల్లు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు తరలి వెళ్లారు. శీతాకాల పార్లమెంటు సమావేశంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసినటువంటి కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాని పదవి నుండి తొలగించాలని డిసిసి అధ్యక్షులు వై మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో అనంతపురంలోని జిల్లా పరిషత్ కార్యాలయం దగ్గర ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నిరసన తెలియజేసి అక్కడనుండి అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయం చేరుకొని జిల్లా కలెక్టర్‌కి మెమరాండం ఇవ్వడం జరుగుతుందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి గుంతకల్లు నుండి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం మహేంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి మల్లికార్జున, జిల్లా కార్యదర్శి షేక్ ఆలం నవాజ్, మైనార్టీ అధ్యక్షులు నబి రసూల్, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు ఎం సువర్ణ, నరసన్న, డి తాయిదాస్, జిలాన్, రామచంద్ర, కుమార్, కిష్టప్ప, శ్రీనివాసులు, ఏసన్న, నాయకులు బయలుదేరారు.

# బెలుగుప్ప గ్రామంలో అశ్వర్థ నారాయణ కట్ట నిర్మాణానికి భూమి పూజ, హోమాలు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలో అశ్వర్థ నారాయణ కట్ట నిర్మాణానికి దాత నాగమ్మ కుమారుడు తిప్పారెడ్డి ఆధ్వర్యంలో ప్రముఖ వేద పండితుడు బ్రహ్మర్షి శ్రీరంగం సరున్మో హన్ తంత్రి చేతుల మీదుగా భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఉదయం నుంచి వేద పండితుల చేత గణపతి హోమం, నవగ్రహపూజ, పూర్ణహుతి, హోమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు, భక్తులు, గ్రామప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వచ్చిన భక్తులకు, ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# ఆపరేషన్ కోసం సహాయం అందించిన పాస్టర్ విజయ్ కుమార్



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న ఓ యువతి కి అదే గ్రామానికి చెందిన పాస్టర్ విజయ్ కుమార్ రూ.15000లు సాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. మండల పరిధిలోని మలయనూరు గ్రామంలో కడుపులోని గడ్డతో సించన అనే యువతి బాధపడుతున్న విషయానికి తోటి మిత్రులు ద్వారా పాస్టర్ అసోసియేషన్ కుందుర్పి మండల అధ్యక్షులు మలయనూరు గ్రేస్ చర్చ్ పాస్టర్ విజయ్ కుమార్ తెలుసుకున్నారు. తక్షణమే ఆమెను పిలిపించి ఆమె వైద్య సహాయంకోసం గ్రేస్ చర్చి తరపున క్రిస్మస్ రోజున 15000రూపాయలు నగదు అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఓపేద మహిళలకు ఆరోగ్యం కోసం పాస్టర్ విజయ్ కుమార్ సహాయం అందించడం పట్ల మలయనూరు ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. సహాయంచేయాలన్న ఆలోచన ఉంటే పాస్టర్ అయినా మాస్టర్ సహాయం అందిచటమే అన్నారు.

## చిన్నారులకు ప్రాథమిక స్థాయిలోనే ధైర్యాన్ని, త్యాగనిరతిని బోధించాలి

### ఉరవకొండ సిడిపిఓ డాక్టర్ బి ఎన్ శ్రీదేవి



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** అంగన్వాడి కార్యకర్తలు చిన్నారులకు పూర్వ ప్రాథమిక విద్య స్థాయిలోనే ధైర్య సాహసాలతో పాటు త్యాగనిరతిని బోధించాలని, అందుకు వీరపుత్రుల చరిత్ర చిన్నారులకు తెలియజేయాలని ఉరవకొండ శిశు అభివృద్ధి పథక అధికారిణి డాక్టర్ బి.ఎన్ శ్రీదేవి తెలిపారు. శుక్రవారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో వీర బాల్య దివాస్ కార్యక్రమంలో భాగంగా ఉరవకొండ సెక్టార్ అంగన్వాడీ కార్యకర్తలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి సిడిపిఓ డాక్టర్ బి.ఎన్ శ్రీదేవి అధ్యక్షత నిర్వహించగా, ఏ.సి.డి.పి.ఓవి. యల్లమ్మ ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయం వరకు అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులతో వీర బాల దివాస్ జరుపుకోవాలని తెలిపారు. సిక్కు గురువు గురు గోవింద్ సింగ్ చిన్న కుమారుల ( ఫతేసింగ్, జోరావర్ సింగ్) ధైర్య సాహసాలను, త్యాగాలను స్మరించుకుంటూ వీర బాల దివాస్ కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు. దేశం కోసం, ధర్మం కోసం అతి చిన్న వయసులోనే తమ ప్రాణాలను తృణప్రాయంగా సమర్పించిన వీరపుత్రుల చరిత్ర పిల్లలకు తెలియజేయాలని చెప్పారు. గురువారం ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ కేంద్రంలో పిల్లలందరితో వీరబాల దివాస్ జరుపుకోవాలని తెలుపుతూ, అంగన్వాడీలకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వీర బాల దివాస్ పట్ల ఇచ్చిన సందేశాన్ని లైవ్ వీడియో ద్వారా ప్రదర్శన చేశారు. ఇందులో భాగంగా ఉరవకొండ ఒకటవ సెక్టార్ సమావేశం నిర్వహించినట్లు సిడిపిఓ బీ.ఎన్ శ్రీదేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ రాజమ్మ, కోఆర్డినేటర్ కె. కల్పన పాల్గొన్నారు.

## కనేకల్లులో శ్రీ అయ్యప్ప స్వామి గ్రామోత్సవం



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల కేంద్రంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయము నందు గురువారం అంగరంగ వైభవంగా పట్టణ పురవీధుల గుండా గ్రామోత్సవం నిర్వహించారు. మరియు శ్రీ అయ్యప్ప స్వామి వార్షికోత్సవం సందర్భంగా శ్రీ అయ్యప్ప స్వామి ఉత్సవమూర్తికి ఉదయాన్నే దేవాలయం నుండి మేళ తాళాలతో శరణం ఘోషల మధ్య శ్రీ చిక్కనేశ్వర చెరువు వరకు ఊరేగించి వసంతోత్సవము కార్యక్రమం నిర్వహించారు. పుణ్యాహవచనం నవగ్రహ ఆరాధన పంచామృత సహిత రుద్రాభిషేకం గణపతి నవగ్రహ ప్రధాన హెూమాలు పూర్ణహృతి మహా మంగళహారతి గణపతి సుబ్రహ్మణ్యేశ్వర అయ్యప్ప స్వామి కు వివిధ అభిషేకం నిర్వహించారు. అన్నదానం నిర్వహించారు సాయంత్రం 6 గంటలకు పట్టణ పురవీధుల గుండా రథంపై అయ్యప్ప స్వామి ఉత్సవమూర్తిని ప్రతిష్టించి ప్రధాన వీధుల గుండా గ్రామోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ గురు స్వాములు, తిమ్మప్ప, చిక్కన్న, నాగప్ప, ప్రకాష్ రెడ్డి, సుధాకర్, శివ, ఆలయ అధ్యక్షులు నాగభూషణం, సుబ్రహ్మణ్యం, గోపాల్ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## కుందుర్పిలో గ్రామోత్సవం



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన కుందుర్పిలో శివస్వాములు, అయ్యప్ప స్వామి ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం గ్రామోస్తవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లాపురం రోడ్ లో ఉన్న శివాలయం నుండి జూనియర్ కళాశాల, రామాలయం, మార్కెట్ మీదుగా, బ్యాంక్ సర్కిల్ వరకు స్వామివారి చిత్రపటంతో భారీ ఎత్తున గ్రామోత్సవం నిర్వహించిన మాలాదారులు ప్రత్యేకపూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివస్వామి, అయ్యప్పస్వామి మాలదారులు పాల్గొన్నారు.

## రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేయండి

### - పౌరసరఫరాల అధికారులతో ఎమ్మెల్యే కాలవ



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** హెచ్చెల్సీకాలవ ,పీఏబీఆర్ తదితర డ్యాంల పరిధిలోని ఆయకట్టు మరియు వ్యవసాయ మోటార్ల ద్వారా జిల్లాలో వరి పంట పండించిన రైతులతోప్రభుత్వం ప్రకటించినమద్దతు ధర మేరకు సకాలంలో కొనుగోలు చేయాలని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులను ఎమ్మెల్యే , ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం ఆనంతపురంలోని ఆయన నివాసంలో సంబంధిత అధికారులు డి.ఎం. రమేష్ రెడ్డి, ప్రసాద్ బాబు, డి.టి. సుబ్రహ్మణ్యం లతో ధాన్యం సేకరణపై సమీక్ష నిర్వహించారు. రాయదుర్గం, శింగనమల నియోజకవర్గాల్లో ఈ ఏడాది రైతులు ధాన్యాన్ని అధికంగా పండించారని, అయితే బహిరంగ మార్కెట్లో తగిన గిట్టుబాటు ధర లేక వారు ఇబ్బంది పడుతున్నారన్నారు. దీంతో రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ఆశ పడుతున్నారన్నారు. అందువల్ల పౌర సరఫరాల శాఖ తరపున ఎక్కువ మోతాదులో రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయాల్సిన అవసరం ఏర్పడిందని కాలవ తెలియజేశారు. ఈ ఏడాది రాయదుర్గం,శింగనమల నియోజకవర్గాల్లో 37,500 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతులు పండించా రన్నారు. అయితే తాజాగా ప్రభుత్వం కేవలం 5 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేసిందని, దీంతో చాలా మంది రైతులు వారు పండించిన ధాన్యాన్ని సకాలంలో ప్రభుత్వానికి అమ్ముకోవడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ముఖ్యంగా రాయదుర్గం నియోజకవర్గంలో బొమ్మనహల్, కనేకల్లు మండలాల్లో అత్యధికంగా ఉత్పత్తి అయిన ధాన్యం ఇంకా రైతుల వద్దనే మిగిలిపోయిం దన్నారు. బహిరంగ మార్కెట్లో ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకన్నా సుమారు రూ. 200 నుంచి 250 వరకు తక్కువ ధర పలుకుతుండటంతో రైతులు, ప్రేవేటు వ్యాపారులకు ధాన్యాన్ని విక్రయించడానికి ముందుకు రావడం లేదని ఆయన పేర్కొన్నారు. సేకరించిన ధాన్యానికి ప్రభుత్వం వెనువెంటనే డబ్బులు చెల్లిస్తున్నందువల్ల కూడా ఎక్కువ మంది రైతులు తమ ధాన్యాన్ని పౌరసరఫరాల శాఖకు అమ్ముకోవడానికి ముందుకు వస్తున్నార న్నారు. రాయదుర్గం నియోజకవర్గంలో నే వేలాదిమంది రైతులు ప్రభుత్వానికి ధాన్యం అమ్ముకోవడానికి రోజుల తరబడి ధాన్యం సేకరణ కేంద్రాల చుట్టూ తిరుగుతున్నారన్నారు. రైతుల ఇబ్బందుల దృష్ట్యా ఎక్కువ మోతాదులో ధాన్యం సేకరించాల్సిన అవసరాన్ని ఇప్పటికే జిల్లా జాయింట్ కలెక్టరుకు ఫోన్లో తాను తెలియజేసిన విషయాన్ని కాలవ అధికారులకు గుర్తు చేశారు. సమీక్ష సమయంలోనే రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ మంజురు జిలానితో ఆయన మాట్లాడారు. రాయదుర్గం నియోజకవర్గంలో ధాన్యం సేకరణలో ఎదురవుతున్న ఇబ్బందులను ఆయనకు వివరించారు. దీంతో ఎండి జిలాని స్పందిస్తూ, మరికొంత ధాన్యాన్ని సేకరించడానికి వెంటనే చర్యలు తీసుకొంటామని ఎమ్మెల్యే కాలవకు హామీ ఇచ్చారు. ధాన్యం సేకరణలో ఎలాంటి అవరోధాలు లేకుండా చూడాలని ఈ సందర్భంగా జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులను కాలవ శ్రీనివాసులు కోరారు.






## భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ

### గుంతకల్లు ఆర్డీవో శ్రీనివాసులు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** గ్రామంలో నెలకొన్న భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వ యంత్రాంగం చొరవ చూపుతోందని, రెవెన్యూ సదస్సు వేదికగా ఈ అవకాశాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని గుంతకల్ ఆర్డీవో శ్రీనివాసులు తెలిపారు. మండల పరిధిలోని ఆమిద్యాల రెవెన్యూ గ్రామంలో గురువారం ఉరవకొండ తహసిల్దార్ ఎస్. మహబూబ్ బాషా ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ రెవెన్యూ సదస్సుకు ఆర్డిఓ శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమకు ఎలాంటి భూ సమస్యలు ఉన్నా వాటిని వ్రాత మూలకంగా అర్జీల రూపంలో అధికారులకు అందజేయాలని సూచించారు. వాటి పరిష్కారానికి సత్వర చర్యలు చేపడతామని భరోసా ఇచ్చారు. వీఆర్వో తో పాటు రైతు సేవా కేంద్రం సిబ్బంది రైతులు సాగు చేసిన పంటల వివరాలను తప్పకుండా ఈ పంటలో నమోదు చేయాలని గుర్తు చేశారు. దీంతో రైతులు ప్రభుత్వం అందించే బీమా, పంట నష్ట పరిహారం, ఇతరత్రా ప్రభుత్వ సాయం పొందేందుకు అర్హత ఉంటుందని తెలిపారు. గ్రామానికి సంబంధించి సుమారు 40 అర్జీలను ప్రజలు అధికారులకు సమర్పించారు. అర్జీదారులకు సిబ్బంది సంబంధిత రసీదులను అందజేశారు. గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 625లో 94 ఎకరాలకు సంబంధించి 34 ఎకరాలు సీలింగ్ కు పోయినట్లు, అందులో మిగిలిన 60 ఎకరాల భూమిలో తమకు 5 ఎకరాలు ఆన్ లైన్లో నమోదు చేయాలని రైతు వేలూరు ఎర్రిస్వామి అర్జీ సమర్పించారు. తహశీల్దార్ మాట్లాడుతూ సర్వే నంబర్ 625 -1 ఇప్పటికే 10 మంది దాకా రైతులు పట్టాలు కలిగి ఉన్నారని, వారందరూ కలిసి వస్తే వాటిని పరిశీలించి ఫిర్యాదుదారులకు న్యాయం చేస్తామని సూచించారు. గ్రామానికి చెందిన హిందూ స్మశాన వాటిక దురాక్రమనకు గురై కుచించిపోయిందని, స్మశానానికి కొలతలు వేసి హద్దులు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు అధికారులకు తెలిపారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యను పరిష్కరిస్తామని ఆర్డీవో శ్రీనివాసులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రామకృష్ణ, దేవదాయ శాఖ ప్రత్యేక అధికారి కె విజయ్ కుమార్, రీ సర్వే ఉపతహసిల్దార్ పవన్, వీఆర్వోలు పెన్నోబులేస్, ఉల్లిగప్ప, షేక్షావలి, షేక్ లాల్ భాష, పంచాయతీ కార్యదర్శి మహబూబ్ బాషా, గ్రామ సర్వేయర్లు భాస్కర్, రామ్ రహీం, శ్రీకాంత్, సురేంద్ర, శ్రీరామ్, ఖాదర్ భాషా, ఎంపీఈఓ శ్యామలాదేవి, వెల్ఫేర్ అసిస్టెంట్ జనార్ధన్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ హరికృష్ణ, మహిళా పోలీస్ పద్మావతి, దేవదాయ శాఖ సిబ్బంది పురుషోత్తం, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలకు సిద్ధం కండి

### డిసిసి అధ్యక్షులు ఇనాయతుల్లా పిలుపు



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్** భారత దేశ వ్యాప్తంగా రేపు శనివారం జరుపుకోనున్న జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు శ్రీ సత్య సాయి జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వేడుకలు జరుపుకోవడానికి సిద్ధం కావాలని డిసిసి అధ్యక్షులు యంయచ్ ఇనాయతుల్లా పిలుపునిచ్చారు. గురువారం ఆయనొక పత్రికా ప్రకటన విడుదల చేశారు. పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలమ్మ ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రతి అసెంబ్లీ, మండల కేంద్రాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఆవిర్భావ దినోత్సవాన్ని ఒక వేడుకలా జరుపుకోవాలని పేర్కొన్నారు. భారత జాతీయ కాంగ్రెస్ (ఐ.యన్.సి) భారతదేశంలోని ఒక ప్రధాన రాజకీయ పార్టీయని 1885 డిసెంబరు 28 న స్థాపితమైన కాంగ్రెస్ పార్టీ ఆసియా, ఆఫ్రికాల్లో విస్తరించి, బ్రిటిషు సామ్రాజ్యంలో ఉద్భవించిన తొట్టతొలి ఆధునిక జాతీయవాద పార్టీయని గుర్తు చేశారు. ఈ సందర్భంగా శ్రీ సత్య సాయి జిల్లా ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ అభిమానులకు ముందస్తు కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## 28న అనంతపురం రూరల్ మండల సర్వసభ్య సమావేశం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం రూరల్ మండల సర్వసభ్య సమావేశం ఈనెల 28న మండల పరిషత్ సమావేశ భవనంలో ఉదయం 10:30 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో దివాకర్ గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. మండల జడ్పిటిసి, ఎంపీటీసీలు, సర్పంచులు, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు అందరూ సకాలంలో హాజరుకావాలని ఆయన తెలిపారు. మండల స్థాయి ఆయా శాఖల అధికారులు తమ శాఖల వారీగా ప్రగతి నివేదికలను సిద్ధం చేసుకుని రావాలని ఎంపీడీవో తెలియజేశారు.

## సమ సమాజ స్వప్నానికి వందేళ్లు



చిలమత్తూరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కొడికొండ చెక్ పోస్ట్ జాతీయ రహదారి సమీపంలో శ్రీ వినాయక ఆటో యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) ఆవిర్భవించి సమ సమాజ స్వప్నానికి వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం శ్రీ సత్య సాయి జిల్లా సిపిఐ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గోవిందరెడ్డి నేతృత్వంలో సిపిఐ జెండా ఆవిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఐ పార్టీ ఏర్పడి 100వార్షికోత్సవాలు జరుపుకుంటున్నామన్నారు. దేశంలో వందేళ్లు చరిత్ర కలిగినదంటే సిపిఐ మాత్రమే అన్నారు. సీపీఐ పేదల భూముల కోసం, భుక్తి, విముక్తి కోసం పోరాటాలు చేసిందన్నారు. స్వాతంత్ర్యానంతరం కూడా సీపీఐ కష్టజీవుల సమస్యల పరిష్కారం కోసం నిరంతర ఉద్యమాలు చేసి కమ్యూనిస్టు పార్టీ చరిత్ర, త్యాగాలను నేటి తరం కూడా తెలుసుకొనేలా చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఆటో యూనియన్ నాయ కులు రవి, పురుషోత్తం, నాగిరెడ్డి, రాజు, రాఘవేంద్ర, మహేష్, గణేష్ పాల్గొన్నారు.

## ఘనంగా 100వ సిపిఐ ఆవిర్భావ దినోత్సవం



లేపాక్షి, మేజర్ న్యూస్ : లేపాక్షి మండల పరిధిలో ఐదుకళ్ళ సదాశివ నగర్ లో సిపిఐ వందేళ్ల ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సిపిఐ నాయకులు మాట్లాడుతూ వందేళ్ల పార్టీ దేశవ్యాప్తంగా కొన్ని కోట్ల మంది పేద ప్రజలకు సమస్య చెప్పే నిరంతరం పోరాటం ఆగదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివప్ప, నారాయణ రెడ్డి, నరసింహారెడ్డి, గోవిందప్ప, మారయ్య, సిపిఐ నాయకులు, కార్యకర్తలు కాలనీ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో వీర బాల దివస్ వేడుకలు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మేరకు దేశవ్యాప్తంగా వీర బాల దివస్ వేడుకలను గురువారం నిర్వహించారు. అనంతపురం జిల్లాలో కూడా బిజెపి ఆధ్వర్యంలో వీర బాల దివాస్ వేడుకలు ఘనంగా జరిగాయి. నగరంలో జరిగిన బాల దివస్ వేడుకల్లో బిజెపి జిల్లా అధ్యక్షులు సంధి రెడ్డి శ్రీనివాసులు, జాతీయ కౌన్సిల్ సభ్యులు ఓలేటి రత్నమయ్య, దిద్దికుంట వెంకటేశ్వర్ రెడ్డి, కణంపల్లి చిరంజీవి రెడ్డి, యువ మోర్చా జిల్లా ఇంచార్జ్ తోట సూర్య ప్రకాశ్ రెడ్డి పాల్గొని వీర బాలులకు నివాళులర్పించి వీర బాల దివస్ విశిష్టతను వారు వివరించారు. సిక్కుల గురువు గురు గోవింద్ సింగ్ కుమారులు ఫతేసింగ్, జోరవర్ సింగ్ లు ఐదు, ఏడు సంవత్సరాల వయసులోనే దేశం కోసం, ధర్మం కోసం తమ ప్రాణాలను సైతం తృణ ప్రాయంగా అర్పించిన వీరపుత్రులు అని కొనియాడారు. గురు గోవింద్ సింగ్, అతని కుమారుల పరక్రమము, త్యాగము చరిత్రలో నిలిచిపోయిందని కొనియాడారు. ప్రతి విద్యార్థి దేశం కోసం, ధర్మం కోసం బలిదానం చేసిన వీర బాలల చరిత్ర తెలుసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కో ఇన్చార్జీలు నాగేంద్ర, గౌతమ్, యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మనోహర్, అయ్యన్న, నాగరాజు, శ్రీనాథ్, గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశలోనే దేశభక్తి, ధైర్య సాహసాలు అలవర్చుకోవాలి



అనంతపురం రూరల్ లెదర్ న్యూస్ : విద్యార్థులు పాఠశాలలో చదువుకున్న వయసు నుంచి ధైర్యం, సాహసం, దేశభక్తి, ధర్మాన్ని అలవర్చుకోవాలని బిజెపి యువమోర్చా నాయకులు వడ్డే ఉప్పు శ్రీనాథ్ పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా గురువారం నిర్వహించిన వీర బాల దివస్ కార్యక్రమం నగరంలోని నెం. 2 ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా బిజెపి యువమోర్చ నాయకుడు వడ్డే ఉప్పు శ్రీనాథ్ హాజరై మాట్లాడుతూ వీర దివస్ ప్రాముఖ్యతను, విశిష్టతను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు దేశభక్తిని పెంపొందించుకొని బాగా చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో బిజెపి నాయకులు రత్నమయ్య, వెంకటేష్ గౌడ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విజయాలతోనే ప్రత్యేక గుర్తింపు

### – క్రికెట్ విజేతగా నిలిచిన ఎస్ఎస్బిఎన్ క్రీడాకారులను అభినందించిన యాజమాన్య సభ్యులు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ఎస్ కే యూనివర్సిటీ అంతర్ కళాశాలల క్రికెట్ టోర్నీ విజేతగా ఎస్ ఎస్ బి ఎన్ డిగ్రీ కళాశాల జట్టు నిలవడంపై యాజమాన్య సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. గురువారం నగరంలోని ఎస్ ఎస్ బి ఎన్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో క్రీడాకారులకు అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల కరస్పాండెంట్ పీఎల్ఎన్ రెడ్డి, ప్రెసిడెంట్ రమణారెడ్డి, సెక్రటరీ నిర్మలమ్మ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్ ఎస్ బి ఎన కళాశాల విద్యతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యతను అందించి క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నట్లు వెల్లడించారు. తమ కళాశాల నుంచి అంతర్జాతీయ స్థాయికి ఎదిగిన క్రీడాకారులు పదుల సంఖ్యలో ఉన్నారంటూ వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్కే



యూనివర్సిటీ అంతర్ కళాశాలల క్రికెట్ పోటీలలో వరుసగా 18 సార్లు ఎస్ ఎస్ బి ఎన కళాశాల జట్టు విజేతగా నిలబడడంపై వారు పెద్ద ఎత్తున క్రీడాకారులను అభినందించారు. మరిన్ని విజయాలతో దూసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్ రాజు, పిడి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## హిందూ స్మశాన వాటిక ఏర్పాటుకు స్థలం కేటాయించండి

నంబులపూలకుంట, మేజర్ న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన రెవిన్యూ సదస్సు నిర్వహణలో భాగంగా గురువారం నంబులపూలకుంట మండల పరిధిలోని తిమ్మమ్మ మర్రిమాను గ్రామ పంచాయతీ నందు నిర్వహించారు. తహసీల్దార్ దేవేంద్ర నాయక్ మాట్లాడుతూ భూ కొలతల్లో తేడా లు, సర్వే నెంబర్ లో మార్పులు, వారసత్వం పేర్ల నమోదు, సరిహద్దు సమస్యలు భూ విస్తీర్ణంలో సర్వే రికార్డులలో నమోదైన తప్పులు, ప్రజలు కోల్పోయిన భూముల అన్ సైడ్, చుక్కల భూముల పరాధీనం వంటి వాటిపై తమ దృష్టికి తీసుకు వచ్చిన ప్రజలు ఇస్తున్న వినతులను క్షుణ్ణంగా పరిశీలించి సమ స్యలను పరిశీలిస్తానని వివరించారు.అదేవిధంగా ఈ సదస్సులో భాగంగా భారతీయ జనతా పార్టీ శ్రీ సత్య సాయి జిల్లా సమా చార చట్ట హక్కు కన్వీనర్ జయరాములు దిగువ గూటిబైలు గ్రామానికి సంబంధించిన హిందూ స్మశాన వాటిక ఏర్పాటుకు తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లడంతో స్థల పరిశీలనలో భాగంగా గూటిబైలు గ్రామానికి తూర్పున ఉన్న ఎద్దుల గుట్ట సర్వే నంబర్ 119 లో స్థాని క మండల సర్వేయర్ జిలాన్, గ్రామ సర్పంచ్ విష్ణు మూర్తి తో కలసి తహసీల్దార్ పరిశీలించటం జరిగింది.

## తహశీల్దార్ ఆధ్వర్యంలో రెవిన్యూ సదస్సు..



మడకశిర మేజర్ న్యూస్: మడకశిర మండలం గౌడనహల్లి పంచాయతీలో గల జమానిపల్లి తురకవాండ్లపల్లి గౌడనహళ్లి, గ్రామాలకు సంబంధించిన రెవిన్యూ సమస్యలపై తహసిల్దార్ కరుణాకర్ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమంలో అక్రమ పట్టాదారు పాసు పుస్తకాలు పంట పొలాలకు దారి తదితర సమస్యలకు సంబంధిం చిన వినతి పత్రాలు ప్రజలు సమర్పిం చారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కరుణాకర్తో పాటు సర్వేయర్లు హరీష్, రాజశేఖర్,గ్రామ రెవెన్యూ అధికారి చరణ్, తెదేపా జనసేన కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశి ఉత్సవాల పోస్టర్ల ఆవిష్కరణ..



మడకశిర మేజర్ న్యూస్:మడకశిర మండల పరిధిలో గల నీలకంఠాపురం గ్రామంలో వెలసిన నీలకంటేశ్వర స్వామి ఆలయం లో జరుగు వైకుంఠ ఏకాదశి ఉత్సవాల పోస్టర్లను గురువారం రోజు ఆలయ ప్రధాన అర్చకులు గ్రామస్తులు కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ.. నీలకంఠేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు మడకశిర నియోజకవర్గం లోని ప్రజలు భక్తాదులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారి కృపా కటాక్షం పొందాలని మరియు బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

## వైవిఆర్ రిజర్వాయర్ నుంచి నీటి విడుదల

ముదిగుబ్బ, మేజర్ న్యూస్:మండల పరిధిలోని అడవి బ్రాహ్మణపల్లి సమీపానగల యోగి వేమన రిజర్వాయర్ నుంచి గురువారం రాత్రి సుమారు ఐదు గంటల పాటు నీటిని దిగువకు విడుదల చేయనున్నట్లు ఏఈ కృష్ణ కుమార్ తెలిపారు. రిజర్వాయర్ పూర్తిస్థాయి నీటిమట్టం చేరడం, పైప్ ప్రాంతాల నుంచి వరద నీరు వస్తున్నందున రిజర్వాయర్ భద్రత నిమిత్తం రెండు గేట్ల ద్వారా నీటిని విడుదల చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ విషయాన్ని తాసిల్దార్ రెవెన్యూ సిబ్బంది లోతట్టు గ్రామాలలో ప్రజలకు దండోరా ద్వారా తెలియజేయడం జరిగిందన్నారు. దొరిగల్లు సమీపాన గల మద్దిలేరు బ్రిడ్జి వద్ద ఎటువంటి ప్రమాదాలు జరగకుండా పోలీసులు తగు బందోబస్తు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. నీటి విడుదల సమయంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఆయన తెలిపారు.

# అమరవీరుల త్యాగాలకు గుర్తుగా వీర్ బాల్ దివస్

### – ఐసిడిఎస్ పిడి వనజా అక్కమ్మ

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, జిల్లా కలెక్టర్ ఆదేశాలతో వీర్ బాల్ దివాస్ కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా అన్ని చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్, ఐ సిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్వాడి సెంటర్లో , ఈసీసీఈ కార్యక్రమాలు నిర్వహించి పిల్లలలో ధైర్యము, త్యాగము, దేశభక్తి పై వివరించారు. ఆర్డిటి పంగల్ రోడ్ లోని విభిన్న ప్రతిభావంతుల పాఠశాలలో నిర్వహించిన వీర బాల్ దివస్ వేడుకలకు ఐసిడిఎస్ పిడి వనజా అక్కమ్మ ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ బాల వీర్ దివాస్ జరుపుకోవడానికి గల చరిత్రను ప్రాముఖ్యతను వివరించారు. గురు గోవింద్ సింగ్ కుమారులు ఫతేసింగ్, జోరవర్ సింగ్ అమరవీరులకు గుర్తుగా ప్రధాని నరేంద్ర మోడీ వీర్ బాల్ దివాస్ ను జరుపుకోవాలని ప్రకటించారని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సందేశాన్ని ప్రత్యక్ష ప్రసారం



ను పిడి పిల్లలతో , ఆర్డిటి సిబ్బందితో కలిసి వీక్షించారు. ఎస్ , ఏ కాంపిటీషన్ క్విజ్ , డ్రాయింగ్ కాంపిటీషన్లో విజేతలకు పిడి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ సమితి నుండి ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎం.వేంకటేశ్వరి, కమలాక్షి ఓఆం డబ్ల్యూ, చైల్డ్ లైన్ సిబ్బంది ఎన్. నిర్మల (కేస్ వర్కర్) , ఇంచార్జ్ కాశీ విశ్వనాథ్ , పాఠశాల యాజమాన్యం, ఆర్ డి టి సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా సిపిఐ ఆవిర్భావ దినోత్సవం






**ధర్మవరం మేజర్ న్యూస్:** నిరంతరం ప్రజల కోసం బడుగు బలహీన వర్గాల కోసం పోరాటం చేసే ది సిపిఐ పార్టీ ఒకటేనని నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు పేర్కొన్నారు. గురువారం ధర్మవరం లో ని రాఘవేంద్ర స్వామి కళ్యాణమండపం నుండి గాంధీనగర్, ఎన్టీఆర్ సర్కిల్, కళాజ్యోతి, బస్టాండ్ దగ్గర ఉన్న సిపిఐ పార్టీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. తరువాత సిపిఐ పార్టీ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా , రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాటమయ్య,చేతి వృత్తిదారుల రాష్ట్ర కార్యదర్శి జింక చలపతి హాజరయ్యారు.

ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు మాట్లాడుతూ మతోన్మాద బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రజా వ్యతిరేఖ విధానాలు అవాలంబిస్తున్న ప్రభుత్వాలకు వ్యతిరేఖంగా పోరాటాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.నిరంతరం ప్రజల కోసం వారి సమస్యల కోసం, పేద మధ్య తరగతి, బడుగు బలహీన వర్గాల కోసం, భారత కమ్యూనిస్టు పార్టీ ఎప్పుడు వారి వెంట ఉండి ఎన్నో ఉద్యమాలు చేసి ప్రజల కోసం ప్రజలతో ఉండి పనిచేసే పార్టీ మన భారత కమ్యూనిస్టు పార్టీఅని అన్నారు.1925, డిసెంబర్ నెల,26, ఉత్తర ప్రదేశ్ కాన్పూర్ లో పార్టీ ఆవిర్భవించి నేటికీ,,100, సంవత్సరములు అయినది సిపిఐ బ్రిటిష్ సర్కారుకు వ్యతిరేకంగా భారత దేశంలో సంపూర్ణ స్వతంత్రం కావాలని పిలుపునిచ్చిన ఏకైక పార్టీ సిపిఐ దేశంలో వందేళ్లు చరిత్ర కలిగిన పార్టీ సిపిఐ అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాటమయ్య గారు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు,కుళ్లాయప్ప, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కమతం కాటమయ్య, చేనేత కార్మిక సంఘంజిల్లా కార్యదర్శి, వెంకట నారాయణ,అధ్యక్షులు, పోలా లక్ష్మీనారాయణ,గౌరవ అధ్యక్షులు వెంకటస్వామి,సిపిఐ పట్టణ కార్యదర్శి పూల శెట్టి రవికుమార్, పట్టణ సహాయ కార్యదర్శి, ఎర్రంశెట్టి రమణ, %ూఅఎట% జిల్లా అధ్యక్షులు, సకల రాజా,బత్తలపల్లి మండల కార్యదర్శి, బండల వెంకటేష్, సన్న పెద్దన్న,, నాగభూషణ, తాడిమరి మండల కార్యదర్శి లక్ష్మీనారాయణ దాసు సన్న పెద్దన్న చౌడప్ప మహిళా సమైక్య నాయకులు లలిత నాగమ్మ శ్రీధర్, బాల రంగయ్య, శ్రీనివాసులు, సురేష్, ఆదినారాయణ, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# కబ్జాదారుల నుండి మా భూమిని ఇప్పించండి.. బాధితుల ఆవేదన

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రావు చెరువు గ్రామం కురుబ సామాజిక వర్గానికి చెందిన నాగలక్ష్మిమ్మ, గంగమ్మ చంద్రశేఖర, వీరనారప్ప, వారి స్థిరాస్తి భూమి సర్వే నెంబర్ 458-3, 4లో 10 ఎకరాల 20 సెంట్లు భూమి కలదు అందులో భాగంగా రెండు ఎకరాల 15 సెంట్లు యల్లప్ప అమ్ముకున్నారు,మిగులు భూమిని మాకు సర్వే చేయించాలని బాధితుడు కొంక కుల్లాయప్ప తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రావులచెరువు గ్రామానికి చెందిన రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు మా భూమిని కొని మిగిలిన భూమిని కూడా కబ్జా చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు అని తెలిపారు. కబ్జాదారుల నుండి మా భూమిని కాపాడి, ఇంకా మిగిలిన భూమిని సర్వే చేయించాలని ఎమ్మార్వో కు సర్వే చేయమని అర్జీ ఇవ్వడం జరిగింది అని తెలిపారు. స్పందించిన ఎమ్మార్వో వెంటనే ఈ భూమిని సర్వే చేయాలని మండల సర్వేయర్ కు తెలపడం జరిగిందన్నారు. మండల సర్వే భూమిలోకి వచ్చి కోర్టు ద్వారా (ఓయస్) నెంబర్ వచ్చిందని, మేము భూమిని సర్వే చేయలేమని వెనక్కి వెళ్లడం జరిగింది అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ కి అర్జీ ఇవ్వడం జరిగింది అని, కలెక్టర్ స్పందించి వెంటనే డివిజనల్ సర్వేకు సర్వే చేయమని ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. డివిజనల్ సర్వేర్ బాధితులకు ఫోన్ ద్వారా ఈనెల 26న భూమిని సర్వే చేస్తామని తెలపడం జరిగిందన్నారు. గురువారం ఉదయం భూమి దగ్గరికి వచ్చి



తూతూ మంత్రంగా కల్లబొళ్ళు మాటలు చెప్పి రెడ్డి సామాజిక వర్గానికే వత్తాసు పలుకుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. మాభూమి అన్ని విధాల హక్కుదారులను అయినప్పటికీ మాకు తాసిల్దార్ కార్యాలయం వారు న్యాయం చేయలేకపోతున్నారు అని ఆవేదం వ్యక్తం చేశారు. మా తాత అయిన పెద్ద ఎల్లప్ప, ఎల్లప్ప కొడుకులకు రాతపూర్వకంగా రాపించి, ఇచ్చిన పత్రాలు మా దగ్గర ఉన్నాయని, మేము వారి (వారసులు) మనవల్లము అని తెలిపారు. ఇప్పటికైనా వాస్తవాలను గ్రహించి, కలెక్టర్ ఆదేశాల మేరకు మాభూమి మాకు సర్వే చేయించి, అధికారులు మాకు న్యాయం చేయాలని కోరారు.

## సోమందేపల్లిలో
# సిపిఐ ఆవిర్భావ దినోత్సవం

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ఎన్టీఆర్ సర్కిల్ లో గురువారం సిపిఐ 100వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి బాలస్వామి మాట్లాడుతూ 1925, డిసెంబర్ 26 వ తేదీన ఉత్తర ప్రదేశ్ కాన్పూర్ లో పార్టీ ఆవిర్భవించి నేటికీ 100 సంవత్సరాలు పూర్తి అయినట్లు, బ్రిటిష్ సర్కారుకు వ్యతిరేకంగా భారతదేశంలో సంపూర్ణ స్వతంత్రం కావాలని పిలుపునిచ్చిన ఏకైక పార్టీ సిపిఐ దేశంలో వందేళ్లు పూర్తి అయినట్లు తెలిపారు. సిపిఐ పార్టీలో అనేక మంది త్యాగాలు చేసి జైలుకు వెళ్లారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిపిఐ పార్టీ నాయకులు తిమ్మయ్య, అంజనమ్మ, నూర్జహాన్ ఆంజనేయులు, రత్నమ్మ, గంగప్ప, మంజు తదితరులు పాల్గొన్నారు.



## మండల పూజకు
# రూ.10,111 అందజేత

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** నియోజ కవర్గంలోని రాంపురం పంచాయతీ కొండ పల్లి గ్రామంలో శనివారం నిర్వహిం చుకోబోయే అయ్యప్ప స్వామి మండల పూజా కార్యక్రమానికి 10111 రూపాయలు వైసీపీ యువ నాయకులు గోపాల్ రెడ్డి అయ్యప్ప స్వాములకు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా అయ్యప్ప మాలలు ధరించిన స్వాములు మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలుగా ఆధ్యాత్మికంగా మండల పూజా కార్యక్రమానికి యువ నాయకులు గోపాల్ రెడ్డి కార్యక్రమాలపై ఖర్చులను అందజేస్తున్నారని అతనికి ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని తాము ప్రార్థిస్తున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా రాబోయే రోజుల్లో కూడా ఆయన వంతుగా సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాపన్న, నాగిరెడ్డి, కుమార్ నాయక్, తిప్పారెడ్డి, సాయికుమార్, అయ్యప్ప స్వామి బృందం పాల్గొన్నారు.



# 'నేటి దినపత్రిక సూర్య' క్యాలెండర్ ఆవిష్కరించిన మండల తెదేపా నాయకులు



**బత్తలపల్లి మేజర్ న్యూస్:** నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ను బత్తలపల్లి మండల తెలుగు దేశం నాయకులు గురువారం ఆవిష్కరించారు. మండల తెదే పా కార్యాలయం నందు మండల కన్వీనర్ గోనుగుంట్ల నారా యణరెడ్డి ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్క రించారు అనంతరం వారు మాట్లాడుతూ నేటి సమాజంలో ఉన్నది ఉన్నట్లుగా నిజాయితీగా వార్తలు రాసే పత్రిక సూర్య మాత్రమేనని కొనియాడారు. ఈ కార్యక్రమంలోమండల తెదేపా కన్వీనర్ కోనుగుంట్ల నారాయణరెడ్డి, క్లస్టర్ ఇన్చార్జులు నెట్టెం రమణ, కాకర్ల సురేంద్ర, గంటాపురం తెదేపా నాయకుడు జాంపుల రవి, వేల్పుమడుగు నాగార్జున రెడ్డి, బాలాంజనేయులు, వీర, దేరంగుల ప్రతాప్, ఎస్సీ సంఘం నాయకులు విశ్రాంత ఉపాధ్యాయుడు ఉమ్మల చంద్రశేఖర్, బొమ్మినేని వెంకట చౌదరి, రాజా, దేరంగుల మహేంద్ర,నారాయణస్వామి,లక్ష్మీనారాయణ, వడ్డే సత్తి తదితరులు పాల్గొన్నారు.

# బాలగొండ వీరనారప్పకు డాక్టరేట్

**-వీరనారప్పకు పలువురు ప్రశంసలు**

**బత్తలపల్లి మేజర్ న్యూస్:** భాగవతంలోని మానవ సంబంధాలు ప్రతిఫలం అనే అంశంపై పీహెచ్డీ పూర్తి చేసిన బాలకొండ వీరనారప్ప కు గురువారం శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో అవార్డు అందుకున్నాడు. శ్రీకృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయంలో తెలుగు మరియ తులనా త్మకసాహిత్యశాఖలో ఆచార్య ఎన్. ఆర్. సదాశివరెడ్డి పర్య వేక్షణలో భాగవతంలోని మానవ సంబంధాలు- ప్రతి ఫలనం అనే అంశంపై పరిశోధన చేసిన బాలగొండ వీరనారప్పకు శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం పీహెచ్డీ అవార్డును ప్రధానం చేసింది. తక్కువ సమయంలో ఎం. ఫిల్ మరియు పిహెచ్డీలను పూర్తి చేసినందుకు పలువురు అభినందించారు. పలు జాతీయ, అంతర్జాతీయ సదస్సులలో పాల్గొన్నారు.



# శుభకార్యానికి హాజరైన తెదేపా నాయకులు



**చెన్నే కొత్తపల్లి, మేజర్ న్యూస్:** మండలం లోని మేడాపురం గ్రామం తెదేపా కార్యకర్త డీలర్ నారాయణ కూతురు వివాహానికి హాజరైన సీనియర్ నాయకుడు నారాయణ చౌదరి , మండల కన్వీనర్ ముత్యాలు రెడ్డి , బీసీ సెల్ అధ్యక్షుడు రంగయ్య వివాహానికి హాజరయ్యారు.

# హెచ్‌పి గ్యాస్ వినియోగదారులకు ముఖ్య గమనిక

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండలంలోని హెచ్‌పీ గ్యాస్ వినియోగిస్తున్న వినియో గదారులకు గతంలో ఒడిసి ఏజెన్సీ నుండి పంపిణీ చేస్తున్న గ్యాస్ సిలిండర్లు సోమందేపల్లి మంజునాథ హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీకి మార్పిడి జరిగినాయి. అందుకోసం వినియోగదారులు గమనించి గ్యాస్ కార్యాలయం వద్దకు తమ వినియోగదారుల పుస్తకాన్ని తీసుకువచ్చి మార్పిడి చేసుకోవాలని ఏజెన్సీ యజమాని డిసి లోకేష్ మేజర్ న్యూస్‌కు తెలియజేశారు. ప్రతి ఒక్క వినియోగదారుడు వెంటనే ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని స్థానిక గ్యాస్ ఏజెన్సీ వినియోగదారులుగా మారాలని తెలియజేశారు.



# అయ్యప్ప భక్తులకు అన్నదానం

**- టిడిపి సీనియర్ నాయకుడు రామ్మూర్తి నాయుడు..**

**రామగిరి మేజర్ న్యూస్:** మండలంలోని గంగంపల్లి గ్రామం లో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు రామ్మూర్తి నాయుడు గృహం నందు గురువారం అయ్యప్ప భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అయ్యప్ప భక్తులు భజనలతో గంగంపల్లి గ్రామం మారుమ్రోగింది. అయ్యప్ప చిత్రపటానికి వివిధ రకాల పూలతో అలంకరించి అయ్యప్ప సంకీర్తనలతో కార్యక్రమం సాగింది. అనంతరం సీనియర్ నాయకులు రామ్మూర్తి నాయుడు అయ్యప్ప భక్తులకు అన్నదానాన్ని స్వయంగా నిర్వహించారు.



## గూటిబైలులో రెవెన్యూ సదస్సు



నంబులపూలకుంట, మేజర్ న్యూస్: మండలంలోని గూటి బైలు గ్రామంలో తాసిల్దార్ దేవేంద్ర నాయక్, సర్పంచ్ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. సమావేశంలో భూ సమస్యలపై 8 అర్జీలు, ఆదాయ ధ్రువీకరణ పదాల కోసం పది వినతులు వచ్చినట్లు తాసిల్దార్ తెలిపారు. సమావేశంలో సర్వేయర్ తో పాటు వీఆర్వో, ఇబ్బంది పాల్గొన్నారు.

## గుండుమల ఎస్ఎన్ తండాలో తీరిన తాగునీటి సమస్య..



మడకశిర మేజర్ న్యూస్:మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తెదేపా ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు గుండుమల గ్రామ పరిధిలో గల ఎస్,ఎన్,తాండలో చాలా త్రాగునీటి సమస్య ఉందని మాజీ సర్పంచ్ చంద్రప్ప దృష్టికి తీసుకెళ్లడంతో మాజీ సర్పంచ్ చంద్రప్ప స్పందించి ఆ తాండాకు బోర్ వేయించారు బోర్ వేయడంతో పుష్కలమైన నీరు లభించాయి అనంతరం తండావాసులు మాట్లాడుతూ..మాకు బోరు వేయించి తాగునీటి సమస్యను తీర్చిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు మరియు ఇన్చార్జ్ గుండుమల తిప్పేస్వామికి మాజీ సర్పంచ్ చంద్రప్పకు మేము ఎప్పటికీ రుణపడి ఉంటామని వారు మా గుండెల్లో ఎప్పటికీ చిరస్థాయిగా ఉంటారనిన మహిళలు హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## సిపిఐ 100వ ఆవిర్భావ దినోత్సవం



తనకల్లు, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడల్లో సిపిఐ మండల కన్వీ నర్ రెడ్డప్ప అధ్యక్షతన సిపిఐ పార్టీ నూరవ ఆవి ర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చారు. అనంతరం సిపిఐ వంద సంవ త్సరాలు వేడుకల సందర్భంగా కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కన్వీనర్ రెడ్డప్ప, రైతు సంఘం నాయకులు చౌడప్ప యాదవ్, ఇక్బాల్, సిపిఐ నాయకులు ఆనంద్, రవి నాయక్ , రవికుమార్, మల్లి కార్జున, శ్రీనివాసులు, చలపతి, రెడ్డప్ప, సుగుణమ్మ, అన సూయమ్మ, నాగరాజు తదితరులు పాల్గొ న్నారు.

## ఘనంగా సిపిఐ ఆవిర్భావ దినోత్సవం



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండలం లోని సిపిఐ కాలనీలో సిపిఐ 100 వ్యవస్థాపక దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించడం జరిగింది. సిపిఐ మండల కార్యదర్శి చలపతి మాట్లాడుతూ భారత స్వాతంత్ర్యం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాటం చేసిందని, సిపిఐ నాయకులు ఎంతో మంది స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని ప్రాణ త్యాగాలు చేయడంతో పాటు పలువురు నాయకులు జైలుకు పోయిన సందర్భాలు ఉన్నాయని, ఆనాటి నుంచి ఇప్పటివరకు పేదల పక్షాన నిలబడి లక్షలాది ఎకరాలు భూ పంపిణీ చేసిన ఘనత సిపిఐ దానిని పేర్కొ న్నారు. కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి సుధాకర్, రామచంద్ర, రవి, రత్నమ్మ, రమణమ్మ, దేవేంద్ర, వెంకటేష్, అంజిలప్ప, రమణప్ప, లక్ష్మీనరసు, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ శత వార్షికోత్సవ వేడుకలు



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో సిపిఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు గురువారం శత వార్షికోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండల కార్యదర్శి రమణ ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించి లాల్ సలాం చేశారు. పార్టీ స్థాపించిన మహనీయులకు మౌనం పాటిస్తూ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఐ పార్టీ స్థాపించినప్పటి నుండి ఈనాటి వరకు పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలు పెత్తందార్లు చేస్తున్న అరాచకాలను అంటగడుతూ పేదల పక్షాన నిలబడిన ఏకైక పార్టీ సిపిఐ పార్టీ అని అభివర్ణించారు. 1925 డిసెంబర్ 26వ తేదీన పార్టీ స్థాపించి నప్పటి నుండి పోరాటాల పార్టీ గా దేశంలో పేరొందిందన్నారు. గతంలో మండలం లో పేదల పక్షాన పార్టీ నిలబడిన సందర్భాలు అనేకం అని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ మండల కార్యదర్శి అమీర్,వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి గంగులప్ప,మహిళా సంఘం అధ్యక్షురాలు ఆదిలక్ష్మమ్మ,రైతు సంఘం మండల కార్యదర్శి రాజారెడ్డి తదితర నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులతో సమస్యలు పరిష్కారం

**– సర్పంచ్ జొన్న హర్షవర్ధన్ నాయుడు**



నల్లచెరువు, మేజర్ న్యూస్: రెవెన్యూ సదస్సులతో భూ సమస్యలు పరిష్కారం అవుతాయని తలమర్ల వాండ్ల పల్లి సర్పంచ్ జొన్న హర్షవర్ధన్ నాయుడు అన్నారు. గురువారం మండల పరిధిలోని యర్ర గుంట పల్లి గ్రామ సచివాలయంలో తహసీల్దార్ రవి కుమార్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు ముఖ్య అతిథిగా సర్పంచ్ హర్షవర్ధన్ నాయుడు విచ్చేసారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మక నిర్వహిస్తున్న ఈ రెవెన్యూ సభలు సమస్య పరిష్కారానికి చక్కటి వేదిక అన్నారు. గత ప్రభుత్వంలో ప్రజలు భూ సమస్య పరిష్కారానికి మండల కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి వారిని ప్రజలు తమ గ్రామంలోనే భూ సమస్యలు పరిష్కరించేందుకు అందరికీ చెరువులో రెవెన్యూ సదస్సు నిర్వహణ అభినందనీయమని తెలిపారు. డిప్యూటీ తాసిల్దార్ రవికుమార్ నాయక్ మాట్లాడుతూ రెవిన్యూ సదస్సుల నిర్వహణ ముఖ్య ఉద్దేశం తమ గ్రామంలో ప్రభుత్వ భూములు ఆక్రమిం చుకున్న, రహదా రులు, ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే రహదారులు అక్ర మణలు చేస్తే కఠిన చర్యలు తప్పవని, ప్రజలకు చెరువలో నిర్వహిస్తున్న గ్రామ రేవెన్యూ సదస్సులు యందు తమ సమస్యలను అర్జీ రూపంలో తమకు అందిస్తే ఉన్నత అధికారులు ఆదేశాలు మేరకు న్యాయ పరిష్కారం కు కృషి చేస్తామన్నారు. మండల సర్వేధికారిని చందన మాట్లాడుతూ గ్రామం లో విస్తరించి ఉన్న ప్రభుత్వ భూములు, వాటి విస్తీర్ణం, సర్వే సమయం లో ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజలకు తమ సిబ్బంది అందు బాటులో ఉంటారని ఎటువంటి సమస్యలు ఉన్న సంప్రదించాలని సమస్య పరిష్కారానికి ఉన్నతాధికారుల ఆదేశాలు కృషి చేస్తామన్నారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ లక్ష్మీదేవి, కార్యదర్శి విజయ్, వీఆర్వో శ్రీనివాసులు, సర్వేయర్లు ఇంద్రజ, జ్యోతి,సచివాలయ సిబ్బంది పాటు గ్రామస్తులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కదిరిలో సిపిఐ ఆవిర్భావ దినోత్సవం



కదిరి, మేజర్ న్యూస్: వంద సంవత్సరాల పార్టీ జనం గుండెల్లో మహోన్నత స్థానంసంపాదించుకుని గ్రామస్థాయి నుండి దేశ వ్యాప్తంగా శత వార్షికోత్సవాలు నిర్వహిస్తున్నట్లు శ్రీ సత్య సాయి జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ పేర్కొన్నారు. పట్టణం లోని సిపిఐ కాలనీలో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్ లోని కాన్పూర్ లో 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించిందాన్నారు. భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాటం చేసిన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని తెలిపారు. ప్రజా సమస్యలు తీర్చడం లో రాజకీయ పార్టీలు విఫలమవుతున్న తరుణంలో నాటి నుండి నేటి వరకు చిత్తశుద్ధితో పోరాడే పార్టీ సీపీఐ యే అన్నారు. దేశ స్వాతంత్ర పోరాటంలో పాల్గొని అనేక మంది త్యాగాలు చేశారని, జైలుకెళ్లారని, ప్రాణాలను సైతం తృణ ప్రాయంగా అర్పించారని గుర్తు చేశారు. పేదల భూముల కోసం, భుక్తి, విముక్తి కోసం పోరాటాలు చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మధు నాయక్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మహేంద్ర, సిపిఐ పట్టణ కార్య దర్శి లియాకత్ అలీ, నల్లజోడు పవన్, వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు గుడాల గొంది రమణ, మహిళా సంఘ నాయకురాలు శోభ భవాని శాంతి సుశీల పార్వతి శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# టీటీడీ కళ్యాణ మండపంను అభివృద్ధి చేయాలని వినతి



**కదిరి, మేజర్ న్యూస్ :** నవ నారసింహ క్షేత్రాలలో శ్రీ మత్ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయం అత్యంత ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వెలసిన ప్రాంతం శ్రీ సత్యసాయి జిల్లా కదిరి పట్టణ మని, పుణ్య క్షేత్రంలో భక్తుల సౌకర్యార్థం హిందూ సాంప్రదాయాల ప్రకారం వివాహాలు జరుపుకోవడానికి శ్రీ మత్ ఖాద్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారు తిరుమల తిరుపతి దేవస్థానం వారికి కళ్యాణ మండపం కోసం అధికారికంగా స్థలాన్ని ఇవ్వడం జరిగింది.ఆ కళ్యాణ మండపం లో వివాహాలు జరుగుతూ ఉండేవి కానీ గత కొన్ని సంవత్సరాలుగా నిర్వహణ లోపం కారణంగా ప్రస్తుతం ఆ కళ్యాణ మండపం నిరుపయోగంగా ఉంది.శ్రీ మత్ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దర్శనం కోసం కర్ణాటక , తమిళనాడు, తెలంగాణ వంటి రాష్ట్రాల నుంచి వచ్చే భక్తుల సంఖ్య కూడా క్రమేణా పెరుగుతూ వస్తున్న కారణంగా తిరుమల తిరుపతి దేవస్థానం వారు ఆ కళ్యాణ మండపాన్ని అభివృద్ధి పరిచి భక్తులకు గదులను , పార్కింగ్ సదుపాయం తో పాటుగా కల్పించాలని తిరుమల తిరుపతి దేవస్థానం వారి నుంచి కళ్యాణ మండపం స్థలాన్ని సర్వే చ చేయడానికి వచ్చిన రేరాజు సియోధర్ కి ఎన్ డి ఏ కూటమి తరపున రాయల్ పీపుల్స్ ఫ్రంట్ తరపున వినతి పత్రం అందజేశారు.వారు కూడా సానుకూలంగా స్పందిస్తూ మీరు అందించిన వినతి పత్రాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం వారికి అందిస్తానని సాధ్యం అయినంత తొందరగా టీటీడీ కళ్యాణ మండపాన్ని అభివృద్ధి పరుస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కదిరి జనసేన పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు, రాయల్ పీపుల్స్ ఫ్రంట్ కన్వీనర్ లక్ష్మణ కుటాల భారతీయ జనతా పార్టీ, నాయకులు సేవా భారతి శరత్ కుమార్ రెడ్డి , హరినాథ్ నాయుడు , అరుణ్ కుమార్ , గంగాద్రి పాల్గొన్నారు.

## ఘనంగా వీరబాల దివస్

తాడిమర్రి మేజర్ న్యూస్ : తాడిమర్రి మండల కేంద్రం లో కస్తూరి భా గాంధీ విద్యాలయం లో గురువారం నాడు వీర్ బల్ దివస్ సందర్భంగా బి జే పి నాయకులు రామ్మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వీరబాల దివస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు . .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిక్కుల పదవ గురువు గురు గోవింద్ సింగ్ మరియు ఆయన కుటుంబం దేశం, మతం, ధర్మం రక్షణ కోసం చేసిన త్యాగాలను ఈ సందర్భంగా ప్రత్యేకంగా గుర్తుచేశారు. తన ఇద్దరు చిన్న సాహిబ్జాదాలు నిరంకుశ పాలకుడి ముందు తలవంచకుండా ధైర్యంగా పోరాడి అమరులైన ఘట్టాన్ని గుర్తు చేస్తూ, వారి శౌర్యాన్ని, త్యాగాన్ని కొనియాడారు. డిసెంబర్ 26న ఈ చిన్న వీర బాలకుల్ని స్మరించుకునే ప్రత్యేకమైన రోజు. ఈ సంవత్సరంలో, మొదటిసారిగా, వీరి అమరత్వాన్ని గౌరవిస్తూ భారతదేశంలోని ధైర్యవంతులైన బాలలను సత్కరించడం ప్రత్యేకతగా నిలిచింది. ఈ కార్యక్రమంలో భాగంగా, సిక్కుల వీరోచిత గాథలను గుర్తు చేస్తూ సాంస్కృతిక ప్రదర్శనలు, ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఇది భారతీయులందరికీ స్ఫూర్తిదాయకమై, సమాజంలో త్యాగం, ధైర్యం వంటి విలువలను నేటి తరానికి చేరువ చేసే ప్రయత్నంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో వీర బాల దివస్ కార్యక్రమం మండల విద్యాధికారి వెంకటేష్ , ప్రిన్సిపాల్ వాణిశ్రీ , మోదులకుంట సదా శివ నాయనపల్లి షబ్బీర్ బాషా, షేక్షావలి, ఆత్మకూరు ఆదినారాయణ,పెద్దకోట్ల పార్థసారథి, పాల్గొన్నారు.

# బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం - ఎస్పీ వి.రత్న

**పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లాలో బాల్యవివాహాలు నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు. గురువారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా ఎస్పీ వి రత్న, డిఆర్ఓ విజయ సారధి, ఐసిడిఎస్ పిడి సుధా వరలక్ష్మి లతో కలిసి బాల్య వివాహాల నిర్మూలనపై సమన్వయ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో బాల్య వివాహాల ను అరికట్టేందుకు ప్రణాళిక బద్ధంగా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ముఖ్యంగా ఆర్డిఓలు, సిడిపివోలు, అంగన్వాడీ కార్యకర్తలు, పోలీసులు మరియు గ్రామాల్లో ఉన్న బాల్య వివాహాల నిరోధక కమిటీ సభ్యులు కీలక పాత్ర వహించాలని ఎస్పీ పేర్కొన్నారు. జిల్లాలో గత జనవరి నుండి ఇప్పటివరకు 105 బాల్యవివాహాలు నిలుపుదల జరిగినట్లు తెలుస్తోందని అయితే గ్రామాల్లో ఉన్న పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, మహిళా



పోలీసులు, వీఆర్వోలు ప్రత్యేక దృష్టిని పెట్టి జిల్లాలో పూర్తిగా బాల్యవివాహాలు లేకుండా అరికట్టుటకు కృషి చేయాల అన్నారు. ప్రతినెల డివిజన్, మండల స్థాయిలో కూడా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని, బాల్య వివాహాలు మరియు బాలికలపై జరుగుతున్న లైంగిక నేరాలు తదితర వాటిపై సంబంధిత శాఖ అధికారులు సమీక్ష సమావేశాలు నిర్వహించి వాటిని నిర్మూలించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరు కూడా బాల్య వివాహాల నిర్మూలన సామాజిక బాధ్యతగా గుర్తించాలని బాల్య వివాహ నిరోధక చట్టంపై అవగాహన కార్యక్రమాలు విస్తృతం చేయాలన్నారు. బాలవివాహాలు చేసిన తల్లిదండ్రులతో పాటు ప్రోత్సహించే వారు కూడా శిక్షార్హులేనని తెలిపారు. చట్ట ప్రకారం 18సంవత్సరాల వయసు నిండని అమ్మాయికి 21 సంవత్సరాలు నిండని అబ్బాయిలకు వివాహాలు చేయడం బాల్య వివాహ నిరోధక చట్టం 2006ప్రకారం నేరమని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. ఈ సమావేశంలో పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ, పెనుగొండ ఆర్డిఓ ఆనంద్, కదిరి ఆర్డిఓ శర్మ, ధర్మవరం ఆర్డీవో మహేష్, డిఆర్డిఎపిడి నర్సయ్య, డిపిఓ సమత, వివిధ శాఖ అధికారులు, డిసిపిఓ మహేష్ పిఓ మురళి, పలు స్వచ్ఛంద సేవా సంస్థల 105ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# విద్యార్థులు ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లాలి - డీఈఓ

**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** విద్యార్థులు ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లి విద్యతోపాటు క్రమశిక్షణతో మెలగాలని శ్రీ సత్య సాయి జిల్లా జిల్లా విద్యాధికారి కిష్టప్ప అన్నారు. గురువారం మండలం లో డీఈఓ కిష్టప్ప, ఏజీ సిడివో సంపూర్ణ సుడిగాలి పర్యటన చేశారు. ఇందులో భాగంగా. మండల పరిధిలోని మోడల్ స్కూల్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. పలు రికార్డులు పరిశీలించి సిబ్బంది హాజరు పుస్తకాన్ని పరిశీలించారు. అనంతరం పాఠశాల పరిసరాలను, పలు గదులను పరిశీలించారు. పదవ తరగతి అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యా ర్థులతో ముచ్చటించారు. పాఠశాల నిర్వహణ, విద్యార్థి నీయుల సదుపాయాలు ఇప్పటివరకు జరిగిన విద్యా విధానంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ సమాజంలో విద్యార్థినీ విద్యార్థుల పాత్ర కీలకమని,నేటి భావితరాలే రేపటి సమాజ నిర్దేశకులని, తల్లిదండ్రులు, గురువులను గౌరవిస్తూ తోటి విద్యార్థులతో స్నేహపూర్వకంగా మెలగాలని, పాఠశాల విద్య భవిష్యత్తులో తమ ఉన్నత స్థాయికి నాంది అని, అతి కొద్ది రోజుల్లో రాబోయే ప్రభుత్వ పరీక్షలకు ఆత్మస్థైర్యంతో సిద్ధం కావాలని, ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తేవాలని, సమస్య




పరిష్కారం కు తమ వంతు కృషి చేస్తామన్నారు. అనంతరం సిబ్బందితో సమావేశం నిర్వహించి బోధనా పద్ధతులపై సమగ్రంగా వివరించారు. ప్రభుత్వ నియమాల ప్రకారం విద్యార్థులకు సదుపాయాలు కలిగించాలని, మధ్యాహ్న భోజన నిర్వహణ తీరును నిరంతరం పర్యవేక్షించాలన్నారు. మోడల్ స్కూల్ కాంపౌండ్ నిర్మాణం సరిగా లేక విష పురుగులు పాఠశాలల్లో వస్తున్నాయని. మెయిన్ గేట్ లేక పోవడంతో రాత్రిపూట మందుబాబులతో హాస్టల్ విద్యార్థినులు భయాందోళనలకు గురవుతున్నారని, పాఠశాల ఆవరణలో ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫర్ చుట్టూ కంచె ఏర్పాటు చేయాలని. పాఠశాలకు నైట్ వాచ్మెన్లు లేక ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థినీలు జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వారు స్పందిస్తూ సంబంధిత శాఖలతో సమస్య పరిష్కారానికి కృషి స్థానిక ఎంఈఓ తిరుపాల్ నాయక్ ను ఆదేశించారు. ప్రిన్సిపాల్ రాణా ప్రతాప్ నాయక్, తదితర సిబ్బంది ఉన్నారు.

# యల్లనూరు నూతన ఎస్సైగా రామిరెడ్డి బాధ్యతల స్వీకరణ

యల్లనూరు,మేజర్ న్యూస్ : యల్లనూరు పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా పి.రామిరెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో విధులు నిర్వహించిన ఎస్సై శ్రీరామ్ ప్రసాద్ పై కొన్ని ఆరోపణలు రావడంతో, ఆయనను అనంతపురం వీఆర్కు బదిలీ చేసినట్లు సమాచారం.ఈ నేపథ్యంలో బనగానపల్లెలో ఎస్సైగా పనిచేస్తున్న పి.రామిరెడ్డిని యల్లనూరుకు కేటాయిస్తూ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎస్సై రామిరెడ్డి మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా,చట్టాన్ని కాపాడేందుకు కట్టుబడి ఉంటానని తెలిపారు. మండలంలో శాంతి భద్రతలను మెరుగుపరచేందుకు ప్రజలు సహకరించాలని కోరారు.



# కార్మికులకు వెంటనే జీతాలు చెల్లించాలి

## - మున్సిపల్ కమిషనర్ కు విన్నవించిన సీపీఎం

రాయదుర్గం, మేజర్ న్యూస్: రాయదుర్గం పురపాలిక లో విధులు నిర్వహిస్తున్న ఇంజనీరింగ్ విభాగం మరియు క్లాప్ డ్రైవర్లకు నవంబర్ నెల వేతనాలు వెంటనే చెల్లించాలని సీపీఎం నాయకులు నాగరాజు గురువారం మున్సిపల్ కమిషనర్ కు విన్నవించారు. గత సమ్మెకాలపు ఒప్పందాల హామీల్లో పెండింగ్ జీఓ లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇంజనీరింగ్ , ఎన్ఎంఆర్ , బదిలీ ,కోవిడ్ కార్మికులకు జీఓ నెంబరు 36 ప్రకారం రూ. 21 వేల వేతనం ఇవ్వాలని కోరారు. క్లాప్ డ్రైవర్లకు బకాయి పడ్డ వేతనాలు వెంటనే చెల్లించి , ఆర్థిక పరిస్థితులతో కొట్టుమిట్టాడుతున్న వారి కుటుంబాలను ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య విభాగం నాయకులు రాము ,మల్లేష్ , సిద్దలింగ , ఎర్రిస్వామి ,ఇంజనీరింగ్ విభాగం నాయకులు తిప్పేరుద్ర ,ఇస్మాయిల్, తారానాయక్ పాల్గొన్నారు.



# తాడిపత్రి అర్బన్ ఎస్సైను పరామర్శించిన జిల్లా ఎస్పీ



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం కిమ్స్ సవీర ఆసుపత్రి ఐ.సి.యులో చికిత్స పొందుతున్న తాడిపత్రి అర్బన్ ఎస్సై నాగవీరయ్య ను చూసేందుకువెళ్లిన జిల్లా ఎస్పీ పి.జగదీష్. ఊపిరి ఆడక శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడుతున్న నాగవీరయ్యను తాడిపత్రి ఆసుపత్రిలో చేర్పించి చికిత్స చేయించిన తాడిపత్రి పోలీసు అధికారులు పరిస్థితి సిరియస్ గా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం తాడిపత్రి నుండీ అనంతపురం కిమ్స్ సవీరా ఆసుపత్రికి తరలించారు. ఈవిషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ గారు స్వయాన ఆయనే బుధవారం రాత్రి సదరు ఆసుపత్రికి వెళ్లారు. నాగవీరయ్య ఆరోగ్య పరిస్థితి, సీరియస్ కండీషన్ పై డాక్టర్లతో ఆరా తీసి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. అంతేకాకుండా... ఎస్సై భార్యాపిల్లలతో మాట్లాడి వారికి ధైర్యం కల్పించారు. జిల్లా ఎస్పీతో పాటు నాల్గవ పట్టణ సి.ఐ కనుమూరి సాయినాథ్ వెళ్లారు.

# డిఫెన్స్ మద్యం స్వాధీనం

## 69 బాటిల్లు స్వాధీనం చేసుకున్న పోలీసులు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ప్రోహిబిషన్ , ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తెలిపారు. అనంతపురము సీఐ వారు సిబ్బందితో కలిసి డిఫెన్స్ మద్యంపై దాడులు జరపగా అనంతపురం టౌన్ నందు %ూ%.వెంకట్ అను ఒక వ్యక్తి వద్ద 69 ఫుల్ బాటిల్ డిఫెన్స్ లిక్కర్ స్వాధీనం చేసుకోవడం జరిగింది. రాబోవు పండగలకు సరఫరా చేసుకొనుటకు ఈ మద్యం బాటిల్ తెప్పించినట్లుగా ప్రాథమిక విచారణలో తేలింది. ఈ మద్యం బాటిళ్లు ఎక్కడి నుంచి వచ్చాయి అనే దానిపై విచారణ కొనసాగుతోంది. దీనిపై కేసు నమోదు నమోదు చేసి విచారణ ప్రారంభించడం జరిగింది. ఈ దాడుల్లో ఎస్సైలు జయ నరసింహ, జాకీర్ హుస్సేన్, కృష్ణారెడ్డి, హెడ్ కానిస్టేబుల్ విజయ భాస్కర్, శివప్రసాద్ మరియు కానిస్టేబుల్ నరసింహ నాయక్, ఎర్రిస్వామి, వీరనారపురెడ్డి పాల్గొన్నారు.









# అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలి

### వై.మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు

**అమిత్ షా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలపై నిరసనగా అనంతపురం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ**

**జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున తరలివచ్చిన పార్టీ శ్రేణులు**



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ఏపీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి వైఎస్ షర్మిల రెడ్డి పిలుపుమేరకు అనంతపురం జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు వై మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఇటీవల పార్లమెంట్లో బిజెపి కేంద్రమంత్రి అమిత్ షా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా గురువారం పార్టీ శ్రేణులతో కలిసి గురువారం నగరంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. అనంతపురం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. అక్కడి నుండి సప్తగిరి సర్కిల్ మీదుగా జిల్లా కలెక్టర్ రేట్ కు వెళ్లి జిల్లా రెవెన్యూ అధికారి మలోలా కి మెమొరాండం ను అందజేసి వెంటనే అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పి రాజీనామా చేయాలని అనంతపురం జిల్లా కాంగ్రెస్ పార్టీ తరపున దేశ రాష్ట్రపతికి పంపాలని ఆయనను కోరారు. ఈ కార్యక్రమంలో చేపట్టిన ర్యాలీలో జోహార్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జోహార్ జోహార్, భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం, మోడీ డౌన్ డౌన్, అమీషా వెంటనే రాజీనామా చేయాలి, పార్లమెంట్ నుండి బర్తరఫ్ చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ప్లకార్డులతో నిరసన తెలియజేయడం జరిగింది. అనంతరం డిసిసి అధ్యక్షులు వై మధుసూదన్ రెడ్డి, అనంతపురం ఇన్చార్జి దాదాగాంధీ మీడియాతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బ్యాళ్ళ ప్రసాద్ ఈరన్న, రహంతుల్లా, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇమామ్, గాలి మల్లికార్జున, జిల్లా కార్యదర్శి సోనియా సీన, వడ్డే సీనా, అనంతపురం ఇన్చార్జి దాదా గాంధీ, తాడిపత్రి ఇంచార్జ్ సూర్యనారాయణ రెడ్డి, గుంతకల్ టౌన్ అధ్యక్షులు మహేంద్ర, కళ్యాణ్ దుర్గం, ఉరవకొండ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు పార్టీ శ్రేణులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.










## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన వడ్డెర సంఘం నాయకులు

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** నగరంలోని వడ్డెర్ల సంఘం జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు వడ్డే కుంచపు వెంకటేశులు ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు దేవళ్ళ మురళి ముఖ్య అతిథిగా విచ్చేసి 2025వ సంవత్సరం క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వడ్డెర్ల సంఘం బలోపేతానికి కృషి చేస్తున్న కుంచపు వెంకటేశులును అభినందిస్తూ క్యాలెండర్ను తన చేతుల మీదుగా ఆవిష్కరించడం చాలా సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో వడ్డెర్ల కోసం, వడ్డెర్ల సమస్యల కోసం, ఎస్టీ జాబితాలో చేర్చడంపై.. అలాగే వడ్డే ఓబన్న జయంతిని ప్రభుత్వం నిర్వహిం చేందుకు ప్రయత్నం చేసిన మంత్రి సవితమ్మకు, పార్లమెంట్ సమావేశాలలో వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చడంపై మాట్లాడిన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణకు, అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడిన ఎమ్మెల్యే సింధూర రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో వడ్డెర నాయకులు మంజు, ప్రసాద్, నల్లప్ప, లక్ష్మన్న, వెంకటరాముడు, సుబ్బరాయుడు, సుధాకర్, బస్సు వెంకట్రాముడు, కడియాల కొండన్న, సాకే రామంజి, బాషా, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ యువతి మృతి



**తనకల్లు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రాచినేపల్లి గ్రామ పంచాయతీ బండకాడ పల్లికి చెందిన శ్రావణి (22) 23 తేదీ సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సమయంలో క్రిమీ సంహారక మందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేయగా బంధువులు గమనించి బత్తలపల్లి ఆసుపత్రి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం మృతి చెందింది. తల్లిదండ్రులు పెళ్లి చేసుకోమని మందలించడంతో మనస్తాపానికి గురై ఆత్మహత్య ఆత్మహత్య చేసుకుందని మృతురాలు తండ్రి రాసినేని సత్య నారాయణ ఫిర్యాదు మేరకు ఎస్ఐ గోపి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

### తుగ్లక్ చర్యల్లో జగన్ రెడ్డి

## మరో మైలురాయి దాటారు

**- తాను పెంచిన విద్యుత్ చార్జీలపై తానే ధర్నాకు పిలుపునిచ్చారు**

**- ట్రూ అప్ చార్జీల భారం కచ్చితంగా జగన్ మోహన్ రెడ్డిదే**

**-శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్డే అంజినప్ప**



**హిందూపురం మేజర్ న్యూస్:** తుగ్లక్ చర్యల్లో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మరో మైలురాయిని దాటారని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు వడ్డే అంజినప్ప ఎద్దేవా చేశారు. జగన్ తాను పెంచిన విద్యుత్ చార్జీలపై తానే ధర్నాకు పిలుపునిచ్చారని ఎద్దేవా చేశారు. గత ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన షాక్ కు అయినా జగన్ రెడ్డి కోలుకుంటారు అనుకుంటే.. ఇంకా అదే పంథాలో కొనసాగుతున్నారని పేర్కొన్నారు.

2019 లో తెలుగుదేశం పార్టీ అధికారంలో కోల్పోయిననాటికి రాష్ట్రాన్ని మిగులు విద్యుత్ రాష్ట్రంగా జగన్ మోహన్ రెడ్డికి అప్పగిస్తే... ఐదేళ్లలో అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశాడని విమర్శించారు. ప్రజల సొమ్మును అప్పనంగా తన వారికి దోచిపెట్టేందుకు జగన్ రెడ్డి విద్యుత్ లోటును సృష్టించినట్లు చెప్పారు. పీపీఏలను రద్దు చేయడంతో పాటు సోలార్, విండ్ పెట్టుబడిదారులను బెదిరించి వారిని రాష్ట్రం నుంచి వెళ్లగొట్టి... 10 వేల మెగా వాట్ల పునరుత్పాదక విద్యుత్ ను రాష్ట్రం కోల్పోయేలా చేశారని స్పష్టం చేశారు. విద్యుత్ ఉత్పత్తికి మారుపేరు అయిన ఏపీ జెన్కో ను జగన్ మోహన్ రెడ్డి సర్వనాశనం చేశారని అధ్యక్షులు వడ్డే అంజినప్ప తెలిపారు. ప్రజల విద్యుత్ అవసరాలు అనే పేరు చెప్పి విచ్చల విడిగా విజయసాయి రెడ్డి అండ్ కో నుంచి అధిక రేట్లకు విద్యుత్ కొనుగోలు చేసి విద్యుత్ రంగ నాశనానికి పునాది వేశారన్నారు.

యూనిట్ ధర రూ. 5కు అందుబాటులో ఉన్నా కానీ కమీషన్ల కోసం బహిరంగ మార్కెట్ లో యూనిట్ ను రూ. 8 నుంచి రూ. 14 వరకు జగన్ రెడ్డి అండ్ బ్యాచ్ కొనుగోలు చేసిందని అధ్యక్షులు వడ్డే అంజినప్ప విమర్శించారు. విద్యుత్ చార్జీల పెంపుకు కేవలం జగన్ రెడ్డి అవినీతి, కక్ష సాధింపు, స్వార్థ రాజకీయాలే కారణమని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు జగన్ రెడ్డి చేసిన పాపాలే ప్రస్తుతం ప్రజలకు శాపాలుగా మారి ఇంధన సర్దుబాటు చార్జీల రూపంలో ప్రజలపై భారంగా మారాయని తెలిపారు. అధికారంలో ఉన్నప్పుడు ఎడాపెడా విద్యుత్ కొనుగోళ్లు జరిపి ఆ భారాన్ని ప్రజలపై వేయాలని అధికారంలో ఉన్నప్పుడే జగన్ రెడ్డి ఈఆర్సీని కోరారని జిల్లా అధ్యక్షులు వడ్డే అంజినప్ప గుర్తు చేశారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత తొలిసారిగా 2021-2022 కి ఏపీఈఆర్సీ ఆమోదించిన ట్రూ అప్ చార్జెస్ రూ. 3,082 కోట్లను జగన్ రెడ్డి హయాంలోనే వేసి ప్రజల రక్తం తాగారని విమర్శించారు. తరువాత 2022-2023 కి ఏపీఈఆర్సీ ఆమోదించిన ట్రూ అప్ చార్జెస్ రూ. 6,073 కోట్లను, 2023-2024 కి ఏపీఈఆర్సీ ఆమోదించిన ట్రూ ఆప్ చార్జెస్ రూ. 9,412 కోట్లను జగన్ రెడ్డి హయాంలోనే ప్రజలపై విధించాల్సి ఉండగా... ఎన్నికల ముందు ప్రజల నుంచి వ్యతిరేకత వస్తుందని వాయిదాల పర్వంతో కమిషన్ రద్దు అయ్యే వారం ముందు ఆమోదం తెలిపినట్లు తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు వడ్డే అంజినప్ప గుర్తు చేశారు. జగన్ రెడ్డి గద్దె దిగినా గానీ ఆయన చేసిన పాపాల కారణంగా ఇప్పటికీ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. ఇలా జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రతిపాదించిన విద్యుత్ చార్జీల పెంపు పై ఆ పార్టీ నాయకులు ధర్నాలు చేయాలని జగన్ పిలుపునివ్వడం తుగ్లక్ చర్య కాదా అని జిల్లా అధ్యక్షులు వడ్డే అంజినప్ప ప్రశ్నించారు.

# పేదల పక్షాన నిలిచేది సీపీఐ

### సిపిఐ శత వార్షికోత్సవాల జెండా ఆవిష్కరణలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి కేశవరెడ్డి



**కూడేరు, మేజర్ న్యూస్ :** పేదల పక్షాన నిలిచేది సీపీఐ పార్టీనేనని సిపిఐ శత వార్షికోత్సవాలజెండా ఆవిష్కరణ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి సభ్యులు బి కేశవరెడ్డి అన్నారు. గురువారం ఆయన కూడేరులోని విఘ్నేశ్వర కాలనిలో సీపీఐ వంద సంవత్సరాల వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కేశవరెడ్డి మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ డిసెంబర్ 26, 1925 సంవత్సరంలో ఉత్తరప్రదేశ్లోని కాన్పూర్లో ప్రారంభించడం జరిగిందన్నారు. కమ్యూనిస్టు పార్టీ నిర్బంధంలో పుట్టి పెరిగిన పార్టీ అన్నారు. బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా భారతదేశంలో సంపూర్ణ స్వాతంత్రం రావాలని పిలుపునిచ్చినటువంటి ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీ అన్నారు. దేశవ్యాప్తంగా కష్టజీవులు, శ్రమజీవులు తరపున నిలబడినటువంటి పార్టీ అని తెలిపారు. కమ్యూనిష్టు జిల్లా మహాసభలు మొట్ట మొదటి సారిగా ఉరవకొండలో నిర్వహించారన్నారు. భూ పోరాటము ద్వారా పేదలకు భూపంపిణీ సేపట్టడం జరిగిందన్నారు. జనవరి 2 నుంచి 10వ తేదీ వరకు గత ప్రభుత్వం ఇంటి స్థలాలు ఇవ్వలేకపోయారని గత ఎన్నికల్లో టిడిపి పార్టీ పట్టణాల్లో రెండు సెంట్లు, పల్లెల్లో మూడు సెంట్లు, ఇంటి నిర్మాణానికి 4లక్షలు మేనిఫెస్టోలో పేర్కొనడం జరిగిందన్నారు. ఇంటి నిర్మాణానికి గాను ఐదు లక్షల ఇవ్వాలని సిపిఐ పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు. కరెంటు చార్జీలు 15 వేల 484 కోట్ల రూపాయలు ప్రజలపై భారం వేస్తోందన్నారు. ట్రూ అప్ చార్జీల పేరుతో 6 వేల 72 కోట్లు, సర్ చార్జీల పేరుతో 9 వేల 412 కోట్లు ప్రజలపై పన్ను భారం మోపుతున్నారు అన్నారు. విద్యుత్చార్జీల భారాన్ని ఉపసంహరించు కునేంతవరకు కమ్యూనిస్టు పార్టీ జనవరి మాసంలో ఉధృతం చేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ ఇచ్చి ప్రజలపై భారం పడకుండా జాగ్రత్త తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. విద్యుత్ చార్జీలు తగ్గించేంత వరకు నిరసన కార్యక్రమాలలో మేధావులు, కార్మిక, రైతులు, వ్యాపార వాణిజ్య వ్యాపారస్తులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు పెరుగు సంగప్ప, మండల కార్యదర్శి నారాయణమ్మ, సిపిఐ సీనియర్ నాయకులు రమణ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘంనియోజకవర్గం అధ్యక్షులు మలరాయుడు, మండల సహాయ కార్యదర్శి మంచి నీళ్ళ ప్రసాద్, వెంకటేష్, ఖాసిం పీరా, కూడేరు శాఖ కార్యదర్శి ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## లైంగిక వేధింపులకు పాల్పడుతున్న ఏఓ రాంప్రసాద్పై చర్యలు తీసుకోవాలి

### - సిపిఐ ఎంఎల్న్యూ డెమోక్రసీ నాయకులు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఏవో గా పని చేస్తున్న రాంప్రసాద్ డాక్టర్లను, పారిశుద్ధ్య కార్మికులను, సెక్యూరిటీ గార్డ్స్ ను, వేధింపులకు గురి చేస్తూ కమిషన్ల కోసం బెదిరింపులు, మహిళా సిబ్బందిని లైంగిక వేధింపులకు పాల్పడుతున్న ఏవో రాంప్రసాద్ మీద విచారణ చర్యలు చేపట్టి సస్పెండ్ చేసి, క్రిమినల్ కేసులను నమోదు చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ నాయకులు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ సూపరిడెంట్ డా అజేంద్రరావుకు మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఓ రాంప్రసాద్ ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న రూముకు కాంట్రాక్ట్ మహిళా సిబ్బందిని రోజు రూమ్ కు వచ్చి నాతో కలిసి మాట్లాడి వెళ్లాలని, నేను పిలిచినప్పుడు రూమ్ లోనికి వచ్చి కూర్చొని నాతో మాట్లాడాలని మహిళా సిబ్బందిని వేధించడం జరుగుతున్నదన్నారు. పారిశుద్ధ్య కార్మికుల మీద ఎవరైనా కంప్లైంట్ చేస్తే వారిని పిలిపించి మీ మీద కంప్లైంట్ వచ్చిందని మిమ్మల్ని ఉద్యోగం నుంచి తొలగిస్తానని బెదిరించి కొంతమంది నుండి ఒక్కొక్కరితో రూ.20వేలు తీసుకోవడం ఒక మహిళా పారిశుద్ధ్య కార్మికురాలు ఇతని వేధింపులు భరించలేక చెవి కమ్మలు అమ్మి డబ్బులు ఇవ్వడం జరిగిం దని, ఈ విధంగా అక్రమంగా దుర్మార్గంగా డబ్బులను వసూలు చేస్తున్నాడ న్నారు. కావున ఇప్పటికైనా తమరు వెంటనే పై విషయాల మీద స్పందించి ఏవో రాంప్రసాద్ మీద విచారణ జరిపించి సస్పెండ్ చేస్తూ అతని మీద క్రిమినల్ కేసులను నమోదు చేయించే విధంగా చర్యలు తీసుకోవాలి. లేనిప క్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలుపుతున్నామ న్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గుంతకల్ డివిజన్ కమిటీ కార్యదర్శి బి.సురేష్, కమిటీ సభ్యులు రఘునాథరెడ్డి, జిలాన్, ఐఎఫ్టియు సభ్యులు షేక్షావలి, భాష, నారాయణ, రాందాస్, విశ్వనాథ్, రంగా నాయక్ తదితరులు పాల్గొనడం జరిగినది.

## ఘనంగా సిపిఐ శతజయంతి ఉత్సవాలు




**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల శతజయంతి ఉత్సవాల సందర్భంగా గుంతకల్లులో సిపిఐ కార్యాలయం ముందు సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్ గోపీనాథ్ అధ్యక్షతన పార్టీ పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య ఆహ్వానితులుగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి గోవింద్ సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఎం వీరభద్ర స్వామి పాల్గొన్నారు. తదనంతరం పార్టీ పతాకావిష్కరణ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ బి గోవింద్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గోవిందు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్ర స్వామి సహాయ కార్యదర్శి మహేష్, సిపిఐ మండల కార్యదర్శిలు రాము రాయల్ మాట్లాడుతూ భారత దేశంలో అనేక ప్రాణ త్యాగాలు చేసిన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని భారతదేశాన్ని తెల్ల దొరలు పరిపాలన చేసే సందర్భంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులు ప్రాణ త్యాగాలు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న సందర్భంలో 1920లో నేటి ఉప్పుకిస్థాన్ దేశంలో ఎవిలిన్ భారతదేశానికి సిపిఐ పార్టీ అవసరమని భారత ప్రజలను ఆదుకోవాలని మోహన్ దాస్ కే గాంధీ నాయకత్వాన ప్రజా సమస్యలపై పోరాటం మొదలుపెట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ ఎండి గౌస్, సిపిఐ రూరల్ సహాయ కార్యదర్శి రామాంజనేయులు, ఏఐటీయూసీ మండల కార్యదర్శి ఈశ్వరయ్య, ఏఐటీయూసీ మండల ఉపాధ్యక్షుడు మల్లయ్య, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి కుళ్లాయప్ప, జన సేవాదళ్ రాష్ట్ర ఇన్స్పెక్టర్ మురళి కృష్ణ, ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు వినోద్, వెంకట నాయక్, ప్రజానాట్యమండలి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ప్రసాదు, పుల్లయ్య, ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షులు రోహిత్, ఏఐవైఎఫ్ నాయకులు నందు ధోనిముక్కల శాఖ కార్యదర్శి గురుస్వామి, మిల్లు హమాలి యూనియన్ నాయకులు, పాత గుంతకల్లు హమాలి యూనియన్ నాయకులు, ట్రాన్స్పోర్ట్ హమాలి యూనియన్ నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## పెళ్లి వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన

### టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి గుండారపు శ్రీధర్ చౌదరి



**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండల కేంద్రంలోని స్థానిక శ్రీ సంగమేశ్వర స్వామి దేవాలయంలో గురువారం అరవకూరు తెదేపా మహిళా నాయకులు సంగమ్మ కుమారుడు కనగానపల్లి రాము కుమార్తె మనీషా పెళ్లికి జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి గుండారపు శ్రీధర్ చౌదరి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ మురళి, ప్రధాన కార్యదర్శి గుండా శివయ్య, టిడిపి నాయకులు నరేష్, అరుకూరు గ్రామ టిడిపి అధ్యక్షులు బంధీ శ్రీరాములు, కురువ శ్రీనివాసులు, బందీ సంగప్ప ధర్మవరం పోతులయ్య మసూద్ వలి, ఇప్పేరు దేవా వీర కమ్మూరు ఎర్రి స్వామి, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్ ఆయకట్టు మెంబర్, శేఖర్ సూరి, గిరి, కురుబ ఆంజనేయులు, పొట్టి చెరువు వికాస్, చిన్నప్పయ్య, వీరితో తో పాటు పలువురు పాల్గొన్నారు.



### హిందుత్వ పరిరక్షణకు

## ప్రాణ త్యాగం చేసిన వీరులు

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** మొగలుల దౌర్జన్యం, బలవంతపు మత మార్పిడులకు తలవగ్గక హిందుత్వ పరిరక్షణ కోసం చిరు ప్రాయం లోని తమ ప్రాణాలను తృణప్రాయంగా భావించి గురు గోవింద్ సింగ్ కుమారులు బాబా జో రావత్ సింగ్, బాబా ఫతేసింగ్ అమరవీరులుగా నిలచి జాతి గౌరవాన్ని నిలిపియారని, మతమార్పిడులకు వ్యతిరేకంగా ఎదురు నిలచి ఆత్మ బలిదానాలు చేసుకున్నారని, వారి త్యాగాలను భావి తరాలకు స్ఫూర్తిదాయకమని బిజెపి మండల అధ్యక్షులు సోమల ప్రకాష్ పేర్కొన్నారు. ఆత్మ బలిదానాలు చేసిన వీధి త్యాగాలకు గుర్తుగా ప్రతి ఏటా డిసెంబర్ 26న వీర బాల దివస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు.. స్థానిక కేజీబీవీ పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన పేర్కొన్నారు. దేశము, తాము నమ్మిన హిందుత్వ పరిరక్షణ, హైందవ జాతి గొప్పతనాన్ని చాటడానికి, ప్రాణాలు పోతాయని తెలిసినా వెనకడుగు వేయక మొగలులు ఆజ్ఞకు వ్యతిరేకంగా చిరుప్రాయంలోనే ధైర్య సాహసాలు ప్రదర్శించారని కొనియాడారు. హిందుత్వ పరిరక్షణ అందరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో యువమోర్చా కార్యదర్శి నయీమ్ అహ్మద్, ఫణీంద్ర, బాబు, ప్రసాద్, సుధాకర్, రమేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

### అలుపెరుగని పోరాట చరిత్ర

# సిపిఐ సొంతం

### సిపిఐ వంద సంవత్సరాల వేడుకల్లో జిల్లా కార్యదర్శి సి జాఫర్

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** దేశవ్యాప్తంగా కార్మిక, కర్షక



సమస్యలపై వంద సంవత్సరాలుగా అలుపెరగని పోరాట చరిత్ర కలిగిన పార్టీ సిపిఐ అని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి సి జాఫర్ పేర్కొన్నారు. నగరంలో సిపిఐ జిల్లా కార్యాలయం నీలం రాజశేఖర్ రెడ్డి భవనంలో నగర కార్యదర్శి శ్రీరాములు అధ్యక్షతన వంద సంవత్సరాల వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ హాజరై జెండా ఆవిష్కరణ చేసి కేక్ కట్ చేయడం జరిగింది. జాఫర్ మాట్లాడుతూ భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని పిలుపునిచ్చిన ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీ మాత్రమే అని తెలియజేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ 1925 డిసెంబర్ 26వ తేదీన ఉత్తరప్రదేశ్లోని కాన్పూర్ లో ప్రారంభిం చడం జరిగిందన్నారు.కమ్యూనిస్టు పార్టీ నిర్బంధంలో పుట్టి పెరిగిన పార్టీ అన్నారు. దేశవ్యాప్తంగా కష్టజీవులు, శ్రమజీవులు తరపున నిలబడిన పార్టీ సిపిఐ మాత్రమే అని తెలియజేశారు.100 సంవత్సరాలు చరిత్ర కలిగిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ మరో వంద సంవత్సరాలైనా కూడా ఎర్రజెండా రెపరెపలాడుతూనే ఉంటుందని పేర్కొన్నారు. కాన్పూర్ కుట్ర కేసు బనాయించారు బ్రిటిష్ వారు. మీరట్ కుట్ర కేసులో జైలుకుపోయిన వారు జైల్లోనే అధ్యయనం చేసి వీరోచిత పోరాటం నడిపిన పార్టీ సిపిఐ మాత్రమే అని తెలియజేశారు. పేద ప్రజల కోసం ప్రాణాలను సైతం లెక్కచేయ కుండా ఉరికంబాలను ఎక్కిన నాయకులు కేవలం కమ్యూనిస్టు పార్టీ వారు మాత్రమే అని తెలియజేశారు. మరణం వస్తే ప్రాణం పోతుం దని తెలిసినా కూడా ఒక్క అడుగు ముందుకు వేశారు తప్ప వెనక అడుగు వేయలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున, కార్యదర్శి వర్గ సభ్యులు రామకృష్ణ, కేశవరెడ్డి ,నగర సహాయ కార్యదర్శి రమణ, అల్లిపిర, జిల్లా కార్యవర్గ సభ్యులు లింగమయ్య , ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హనుమంతు రాయుడు ,కుళ్లాయి స్వామి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆనంద్ కుమార్ ,సంతోష్ కుమార్ ,ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్ ,నగర అధ్యక్ష కార్యదర్శులు చిరంజీవి, కృష్ణుడు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వంశీ ,మంజునాథ్ నగర కార్యవర్గ సభ్యులు సమితి సభ్యులు ,జిల్లా సమితి సభ్యులు, ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఇంటింటా క్యాన్సర్ సర్వే

అగళి మేజర్ న్యూస్: మండలంలో నవంబర్ 16వ తేదీ నుంచి క్యాన్సర్ వ్యాధిపై ఏ ఎన్ ఎం,యం, ఎల్. హెచ్. పి. లు,ఆశ వర్కర్లు ఇంటింటా సర్వే చేస్తున్నారు. ఇదివరకు ఆ కుటుంబంలో ఎవరైనా క్యాన్సర్ బారిన పడ్డారా అని, నోటి క్యాన్సర్ గర్భాశయం రొమ్ము క్యాన్సర్లపై వారికి లక్షణాలు ఉన్నాయో లేదో ప్రాథమికంగా గుర్తించి వారి వివరాలను అగళి డాక్టర్లు శివానంద, గాయత్రి ల కు తెలుపుతున్నారు. వైద్యులు క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించి మెరుగైన వైద్య చికిత్స కోసం పుట్టపర్తి,సవేరా తదితర హాస్పిటల్ కు సిఫారసు చేస్తున్నట్లు డాక్టర్ శివానంద తెలిపారు. ఆశా వర్కర్లు ఏఎన్ఎంలు, ఎం ఎల్ హెచ్ పి లు ఇంటింటి సర్వే ద్వారా ప్రజలకు క్యాన్సర్ పై అవగాహన కల్పిస్తున్నారు. క్యాన్సర్ ఉన్నట్లు చాలామందికి తెలియక వ్యాధి తీవ్రంగా మారిన తర్వాత ఆస్పత్రిలో చేరుతున్నారు. ప్రాథమిక దశలోనే క్యాన్సర్ ను గుర్తించడానికి ఈ సర్వే నిర్వహిస్తున్నామని, ఆది దశలోనే సులభంగా నివారించవచ్చు అన్నారు. మగవారిలో పొగాకు, వక్కాకు గుట్కా నమలడము, బీడీ సిగరెట్లు మద్యం తాగడం వాటి నుంచి నోటిలో పుండ్లు నోటి క్యాన్సర్ ను గుర్తించడము, ఆడవారిలో రొమ్ము క్యాన్సర్,తెల్ల మైలు, రుతుక్రమం మార్పులతో పాటు గర్భాశయ క్యాన్సర్ తదితర అనుమానిత లక్షణాలు ఉంటే డాక్టర్ వద్దకు తీసుకెళ్లి పరీక్షించడం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివానంద, సూపర్వైజర్ నర్సారెడ్డి, పి హెచ్ ఎన్ లక్ష్మీదేవి, ల్యాబ్ టెక్నీషియన్ భూషణ్ నాయక్, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## కరెంటు బిల్లుల బాదుడే బాదుడు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి : ఈరలక్కప్ప




అగళి మేజర్ న్యూస్: నేడు శుక్రవారం చేపట్టిన మడకశిర పట్టణం వైయస్సార్ సర్కిల్ నందు కరెంటు బిల్లుల బాదుడే బాదుడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ అగళి బస్టాండ్ లోని వైయస్సార్ విగ్రహం వద్ద గురువారం సమన్వయకర్త ఈరలకప్ప కార్యకర్తలతో కలసి వైఎస్ఆర్సిపి పోరుబాట పోస్టర్లను విడుదల చేశారు. వైయస్సార్ విగ్రహం వద్ద ఉదయం 10 గంటలకు ప్రజలతో కలిసి భారీ ర్యాలీగా వెళ్లి కరెంట్ ఆఫీస్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కరెంటు చార్జీలు తగ్గించాలని కోరుతూ విద్యుత్ అధికారులకు వినతి పత్రం అందజేయడం జరుగుతుందన్నారు. చంద్రబాబు ఎన్నికల సమయంలో కరెంట్ చార్జీలు పెంచను తగ్గిస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే ప్రజలపై రూ.15485 కోట్ల భారం మోపిన నారా చంద్రబాబు వేల కోట్లు బాదుతున్న కూటమి సర్కారుపై నిరసన తెలిపేందుకు మండల నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు అత్యధికంగా హాజరై పోరు బాటను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఈర లక్కప్ప పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈరలక్కప్ప, కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్,జిల్లా వైయస్సార్ సిపి బీసీ సెల్ ఉపాధ్యక్షుడు మహేంద్ర,,సర్పంచ్ హనుమంత రాయప్ప, కో ఆప్షన్ మెంబర్ నసీర్ సాబ్, గంటా నాగరాజు జయకుమార్ సెమివుల్లా గోవిందప్ప లింగరాజు ఇడ్లీ ఈరన్న తిమ్మరాయప్ప ఆర్ఎంపీ డాక్టర్ శివన్న, మాజీ సింగిల్ విండో సెక్రెటరీ రామచంద్రప్ప తదితరులు పాల్గొన్నారు..

## వైయస్ జగన్ మోహన్ రెడ్డిని కలిసిన చాగంటి గురుమూర్తి రెడ్డి

శింగనమల,మేజర్ న్యూస్ :మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని అనంతపురం జిల్లా శింగనమల మండలం సోదనపల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చాగంటి గురుమూర్తి రెడ్డి మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.అనంతపురం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆలూరు సాంబశివారెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని కలిసినట్లు ఆయన తెలియజేశారు.



# పార్టీ బలోపేతం కోసం నూతన కమిటీ ఏర్పాటు చేస్తాం

**- ప్రస్తుత కమిటీని రద్దు చేశాం- ఎవరో స్క్రిప్టు రాసిచ్చారనడం పచ్చి అబద్ధం**

**- మీడియా సమావేశంలో బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు**

రాయదుర్గం, మేజర్ న్యూస్: బీఎస్పీ ని మరింత బలోపేతం చేయడం కోసం త్వరలో నూతన కమిటీ ని ఏర్పాటు చేస్తాం . అందులో భాగంగానే ప్రస్తుత కమిటీ ని రద్దు చేశామని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు స్పష్టం చేశారు. స్థానిక ఏపీ ఎన్జీవో భవనంలో గురువారం ఆయన జిల్లా అధ్యక్షులు గద్దెల నాగభూషణంతోకలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. రాయదుర్గంలో పార్టీ మరింత అభివృద్ధి చెందడం కోసం నూతన కమిటీని రెండు,మూడు రోజుల్లో ఎన్నుకోబోతున్నట్లు తెలిపారు. కొత్త కమిటీ వివరాలను త్వరలోనే మీడియాకి వెల్లడిస్తామని తెలిపారు. తాను ఎవరో స్క్రిప్ట్ రాసిస్తేనే విషయాలను మాట్లాడుతున్నట్లు సోషియల్ మాధ్యమాల్లో తప్పుడు ప్రచారాలు పెడుతున్న వారిపై ఓ స్థాయిలో ఫైర్ అయ్యారు. తాను ఒక డైరెక్టర్ మరియు నిర్మాతనని, ఎవరో స్క్రిప్ట్ రాసిస్తే మాట్లాడాల్సిన ఆగత్యం నాకు పట్టలేదన్నారు. తానే ఎవరికైనా కావాల్సివస్తే కావాల్సినంత స్క్రిప్ట్ రాసిచ్చే స్థాయిలో ఉన్నానని తెలియజేశారు. మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి కంటే ముందుగానే తాను రాజకీయాల్లో ఉన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఏ నాయకుడు వదిలిన బాణాలు తాము కాదని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, కాన్షీరాం ,పూలే లాంటి మహానేతల అడుగుజాడల్లో నడుస్తూ ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటాలు చేయమని చెప్పి తమ పార్టీ నాయకులు వదిలిన బాణాలమని మాత్రమే గుర్తించు కోవాలన్నారు. గత వైసీపీ పాలనలో జగనన్న లేఔట్ల అక్రమాలపై కొత్త కమిటీతో మరింత ఉధృతంగా ఉద్యమాలు చేపడతామని , అదే విధంగా ప్రస్తుత ఎన్డీయే కూటమి ప్రభుత్వం నాయకులు రాయదుర్గంలో విచ్చలవిడిగా ఇసుక మాఫియా, మట్టి ,మైనింగ్ మాఫియా తో పాటు , దళిత భూముల భూకబ్జా దారుల ఆగడాల పై పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

జిల్లా అధ్యక్షులు గద్దెల నాగభూషణం మాట్లాడుతూ ఎవరో చెబితే మాట్లాడే స్థాయి మా పార్టీది కాదని అంబేద్కర్ కల్పించిన స్ఫూర్తితోనే ఎవరికీ భయపడకుండా అక్రమాలపై ఉద్యమించడం బహుజన్



సమాజ్ పార్టీ లక్ష్యమన్నారు. కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరు తలిచే కంటే దేవుడిని తలిస్తే స్వర్గం ప్రాప్తిస్తుంది అని చెప్పిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగ భిక్షతోనే అమిత్ షా,మోదీ అధికారంలో ఉన్నారన్నారు. అమిత్ షా ఆత్మ మోదీ అంటూ చాలా సమావేశాల్లో మోదీ స్వయంగా తెలిపారన్నారు. కాబట్టి అమిత్ షా వెనక మోదీ ఉండి మరి రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ను అవమానించేలా మాట్లాడించారని ఆరోపించారు. తక్షణమే మోడీ అమిత్ షా ద్వయం దేశ ప్రజలకు మరియు అంబేద్కర్ కు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. వెంటనే అమిత్ షాను హెూం శాఖ మంత్రిత్వ శాఖ నుండి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులైన ఇతర పార్టీలకు చెందిన యువకులు బీఎస్పీ పార్టీలో చేరగా ,వారికి నాయకులు పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ జెండాలో అంబేద్కర్ ఫోటోను పెట్టిన ఏకైక పార్టీ తమ బహుజన్ సమాజ్ పార్టీ అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జిలు కాసాని నాగరాజు,లక్ష్మీ నారాయణ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కుళ్లాయప్ప, అనంతపురం జిల్లా పట్టణ అధ్యక్షులు హరితో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలి

**- వై.మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు**

**- అమిత్ షా అనుచిత వ్యాఖ్యలపై నిరసనగా అనంతపురం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ**

**- జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున తరలివచ్చిన పార్టీ శ్రేణులు**

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి పిలుపుమేరకు అనంతపురం జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు వై మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఇటీవల పార్లమెంట్లో బిజెపి కేంద్రమంత్రి అమిత్ షా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా గురువారం పార్టీ శ్రేణులతో కలిసి గురువారం నగరంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. అనంతపురం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. అక్కడి నుండి సప్తగిరి సర్కిల్ మీదుగా జిల్లా కలెక్టర్ రేట్ కు వెళ్లి జిల్లా రెవెన్యూ అధికారి మలోలా కి మెమొరాండం ను అందజేసి వెంటనే అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పి రాజీనామా చేయాలని అనంతపురం జిల్లా కాంగ్రెస్ పార్టీ తరపున దేశ రాష్ట్రపతికి పంపాలని ఆయనను కోరారు. ఈ కార్యక్రమంలో చేపట్టిన ర్యాలీలో జోహార్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జోహార్ జోహార్, భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం, మోడీ డౌన్ డౌన్, అమీషా వెంటనే రాజీనామా చేయాలి, పార్లమెంట్ నుండి బర్తరఫ్ చేయాలని పెద్ద ఎత్తున



నినాదాలు చేస్తూ ప్లకార్డులతో నిరసన తెలియజేయడం జరిగింది. అనంతరం డిసిసి అధ్యక్షులు వై మధుసూదన్ రెడ్డి, అనంతపురం ఇన్చార్జి దాదాగాంధీ మీడియాతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బ్యాళ్ళ ప్రసాద్ ఈరన్న, రహంతుల్లా, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇమామ్, గాలి మల్లికార్జున, జిల్లా కార్యదర్శి సోనియా సీన, వడ్డే సీనా, అనంతపురం ఇన్చార్జి దాదా గాంధీ, తాడిపత్రి ఇంచార్జ సూర్యనారాయణ రెడ్డి, గుంతకల్ టౌన్ అధ్యక్షులు మహేంద్ర, కళ్యాణ్ దుర్గం, ఉరవకొండ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు , పార్టీ శ్రేణులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా సిపిఐ ఆవిర్భావ దినోత్సవం

**- చిన్నారులకు నోట్ పుస్తకాలు అందించిన ఎంఈఓ భాస్కర్**

మడకశిర, మేజర్ న్యూస్ :సిపిఐ ఆవిర్భావించి నేటికీ 100 సంవత్సరాలు పూర్తి కావడంతో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గురువారం సిపిఐ తాలూకా కార్యదర్శి పవిత్ర ఆధ్వర్యంలో ఘనంగా చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి భాస్కర్ హాజరయ్యారు. తొలుత గా స్థానిక పట్టణంలోని సంత మార్కెట్ వద్ద వారు వేడుకలు నిర్వహించారు. అనంతరం వేడుకలలో భాగంగా కార్యదర్శి పవిత్ర కేక్ కట్ చేసి అక్కడకు వచ్చిన అందరికి పంచిపెట్టారు.అనంతరం ఈ కార్యక్రమం లో భాగంగా పట్టణంలోని ఎంపీపీ ఎస్ పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు , స్టేషనరీ సామగ్రిలను మండల విద్యాధికారి భాస్కర్ ఆధ్వర్యం లో విద్యార్థులకు కార్యదర్శి పవిత్ర పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుడు శివన్న, ఉపాధ్యాయురాలు హేమలత, సిపిఐ పట్టణ కార్యదర్శి కన్యా కుమారి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# రూరల్ మండలంలో సిపిఐ శత జయంతి విజయవంతం

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్:** భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ )శత దినోత్సవం అనంతపురం మండల వ్యాప్తంగా సిపిఐ శ్రేణులు ఆవిర్భావం దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సోమల దొడ్డి సిపిఐ కాలనీలో రాప్తాడు నియోజకవర్గ కార్యదర్శి పి. రామకృష్ణ జెండా ఆవిష్కరించి మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ అనేక ఉద్యమాల ఫలితంగానే అనంతపురం నియోజకవర్గ వ్యాప్తంగా వందల స్థాయిలో కాలనీలు నిర్మితమయ్యాయని, లక్షలమంది పేదలు సొంత ఉంటిలో స్వేచ్ఛగా నివసిస్తున్నారంటే సిపిఐ కారణమన్నారు. మండల కార్యదర్శి మేకల రమేష్ మాట్లాడుతూ వంద సంవత్సరాల చరిత్ర కలిగిన సిపిఐ శత దినోత్సవం లో కార్మికులు, పేదలు స్వచ్ఛందంగా హాజరు కావడం సిపిఐ పోరాటమేనన్నారు. కక్కలపల్లి కాలనీ శాఖలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కేశవ రెడ్డి , ఆకుతోటపల్లి గ్రామంలో మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి పద్మావతి, మన్నేల గ్రామంలో గిరిజన సమైక్య రాష్ట్ర నాయకులు, రామాంజనేయులు ఐజి నగర్ లో అనంతపురం రూరల్ మండల కార్యదర్శి కామ్రేడ్ ఎం రమేష్,ఎన్ ఆర్ కాలనీ,ఐదుకల్లు సదాశివ కాలనీలో రాప్తాడు నియోజకవర్గం సహాయ కార్యదర్శి.జి శ్రీకాంత్ , సోమల్ దొడ్డి శాఖలో అనంతపురం రూరల్ మండల సహాయ కార్యదర్శి జీ నరేష్ పాల్గొన్నారు. ధర్మబిక్ష కాలనీలో పార్టీ సీనియర్. ఏఐటీయూసీ. నాయకులు కే. పోతలయ్య



జెండా ఆవిష్కరించారు. పూలకుంట గ్రామంలో అజయ్ కుమార్, కందుకూరు గ్రామంలో వెంకటరాముడు,రావి నారాయణరెడ్డికాలనీలో వెంకటరాముడులు, కృష్ణ రెడ్డి పల్లి లో రైతు సంఘం నాయకులు నాగేష్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య రాప్తాడు నియోజకవర్గం కార్యదర్శి.జి శారద , శాఖ కార్యదర్శులు జి పి ఓబులేసు, నల్లప్ప, వెంకటరాముడు, రెడ్డప్ప, యుగంధర్, అక్కులన్న, నరసింహులు,అదేప్ప, సహాయ కార్యదర్శులు,పాండు, విజయ్, మహేంద్ర, వేణు, సుబ్బరాయుడు, పార్టీ సీనియర్ నాయకులు కుళ్లాయప్ప నాగభూషణ,మహేష్ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ట కోసం... ఊరంతా ఏకం

## – 41 రోజుల పాటు మద్యం.. మాంసం నిషేధం

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** ప్రస్తుత సమాజంలో ఎవరికి వారు వారి ఇష్టారించిన జీవనం సాగిస్తున్న తరుణంలో గ్రామ సంక్షేమం, సమృద్ధి, భగవంతుని కృప కోసం కుల మతాలకతీతంగా ఐకమత్యంగా, అందరి భాగస్వామ్యంతో గ్రామ దేవత పెద్దమ్మ తల్లి, శ్రీ పార్వతి దేవి విగ్రహాలను ప్రతిష్టించి, ఆ కార్యక్రమంలో భాగంగా సుమారు 41 రోజుల పాటు మద్య మాంసాల వినియోగాన్ని నిషేధించుకొని భక్తి ప్రవత్తులు చాటు కున్న అపూర్వ సంఘటన మండల పరిధిలోని గుంజేపల్లిలో నెలకొని ఉంది. ఆగమ పండితులు, గ్రామ స్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని గుంజేపల్లి గ్రామంలో ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంగా, విశేష పుణ్యతీర్థముగా భక్తులచే కొనియాడ బడుతున్న కన్యకల గొందిలో శ్రీ పార్వతి దేవి విగ్రహాన్ని, గ్రామ నడిబొడ్డున గ్రామ దేవత అయిన పెద్దమ్మ తల్లి విగ్ర హాలను పున ప్రతిష్టించాలనుకుని తీర్మానం చేసుకోవడం జరిగిందని, అందులో భాగంగా విగ్రహ ప్రతిష్ట, పూజలు, హెూమాలు, అన్నదాన కార్యక్రమాలకు అవసరమైన నిధుల ను గ్రామంలోని ప్రతి ఇంటి నుండి వారి భాగస్వామ్యం కొరకు చందాల రూపంలో సుమారు 6 లక్షల రూపాయలు సేకరించడం జరిగిందన్నారు. గత నెల 21వ తేదీన కన్యకల గొందిలో పార్వతి దేవి విగ్రహాన్ని,పట్టణ నడిబొడ్డున గ్రామ దేవత పెద్దమ్మ తల్లి విగ్రహాన్ని ప్రతిష్టించడం జరిగిందన్నారు. గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఆగమ పండితుల ఆధ్వ ర్యంలో 19, 20, 21వ తేదీలలో ప్రత్యేక పూజలు, హెూమాలు, అన్నదాన కార్యక్ర మాలు, అభిషేకాలు వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, 21వ తేదీన అమ్మవారి విగ్రహ ప్రతిష్ట నిర్వహించడం జరిగిందన్నారు. విగ్రహ ప్రతిష్ట అనంతరం పూజా కార్యక్రమంలో భాగంగా 41వ రోజున జనవరి రెండో తేదీ మహా మండలాభిషేకం



మహెూత్సవం ఆగమ పండితుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. విగ్రహ ప్రతిష్ట నాటినుండి మండలాభిషేకం నిర్వహించి 41 రోజులు ప్రతిరోజు అమ్మవారి విగ్రహాలకు గ్రామంలోని ఒక్కో కుటుంబం వారు ఒక్కో రోజున అభిషేకాలు నిర్వహించడానికి నిర్ణయించడం జరిగిందన్నారు. గ్రామంలో ఈ కార్యక్రమం జరిగే 41 రోజులు నిష్టగా, నియమ నిబంధనలో జీవించడానికి ప్రజలంతా గ్రామంలో మధ్య మాంసాలను వినియోగించరాదని తీర్మానం చేసుకోవడం జరిగిందన్నారు. ఆ తీర్మానం మేరకు జనవరి రెండు వరకు గ్రామంలో మధ్య మాంసాల వినియోగం నిషేధించుకున్నట్లు వారు తెలిపారు. రెండో తేదీన జరిగే మహా మండలా అభిషేకానికి పెద్ద ఎత్తున తరలివచ్చి ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అమ్మవారి విగ్రహ ప్రతిష్టను, మహా మండల అభిషేకాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం ఆగమ పండితుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు.

# ఘనంగా సిపిఐ శత జయంతి ఉత్సవాలు

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలం తరిమెల, నిదనవాడ గ్రామాలలో భారత కమ్యూనిస్టు పార్టీ శత జయంతి ఉత్సవాలు సిపిఐ జిల్లా సమితి సభ్యులు తరిమెల రామాంజనేయులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.సిపిఐ ఎర్ర జెండాను ఆవిష్కరించి సిపిఐ జిందాబాద్ అంటూ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి 100 సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా జెండా ఆవిష్కరించడం ఎంతో ఆనందంగా ఉందని తెలియజేశారు. సిపిఐ నిరుపేదలకు,



బడుగు,బలహీన వర్గాల వారికి,రైతులకు, కర్షకులకు, శ్రామికులకు అండగా నిలుస్తుందని తెలియజేశారు. ప్రజా,రైతు పోరాటలలో ముందుండి నడుస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తరిమెల గ్రామపంచాయతీ సర్పంచ్ ఓబులేసు, శ్రీనివాసులు, ఎం.ఓబులేసు, ఖాదర్ వల్లి, దుబ్బన్న,దైవత్వం, శ్రీరాములు,ముని,నాగరాజు, భాష, ఆనంద్ ,అనిల్ కుమార్ ,భాస్కర్, కుల్లాయప్ప, సంజప్ప, ఆదినారాయణ,నల్లప్ప, ఈశ్వరయ్య, శ్రీనివాసులు,శేషానంద రెడ్డి,అప్పిరెడ్డి,సోమశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా 170 దంపతులకు షష్ఠి పూర్తి

## - భీమ రాత శాంతి మహెూత్సవం

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : సద్గురువుల ఆశీస్సులతో వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక శ్రీ7 కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన సామూహిక షష్టిపూర్తి మహెూత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గురువారం స్థానిక శ్రీ7 కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన సాయి సామూహిక షష్టిపూర్తి మహెూత్సవం 4వ సారి 170 మంది వయోవృద్ధులు శాస్త్రవేత్తకంగా నిర్వహించారు. షష్టిపూర్తి మహెూత్సవానికి ప్రసిద్ధి చెందిన తిరుక్కడయురి నుండి అభిరామ అమ్మవారి క్షేత్రం నుండి స్వాములు షష్ఠి పూర్తి కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించారు. అంతకు మునుపు ప్రాతః కాలం నుండి షష్టిపూర్తి దంపతులకు మంగళ స్నానం గోపూజ రుద్రాభిషేకం శ్రీ వెంకటేశ్వర కళ్యాణం సీతారాముల కళ్యాణం శివపార్వతుల కళ్యాణం రుద్రహెూమం తదితర కార్యక్రమాలు హైదరాబాదుకు చెందిన స్వాములు ఘనంగా సాక్షరతకంగా సాంప్రదాయ బద్ధంగా నిర్వహించి భక్తులను విశేషంగా ఆకట్టుకున్నారు. పూజా కార్యక్రమాలు ఆది నుండి అంతం వరకు దేవరకొండ బాలాజీ స్వామి గిరి ప్రసాద్ శర్మలు అద్భుతంగా పర్యవేక్షించి అందరి మన్ననలు పొందారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా డిప్యూటీ మేయర్ వసంతి సాహిత్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ్ సాయి కుమార్ మాతృమూర్తి రుక్మిణి 1,50,000 ఆర్థిక సాయం అందించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బల్లా కన్వెన్షన్ యజమానులు అంబటి అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ కార్యకర్తల ఇళ్ల స్థలాలకు హద్దులు చూపించండి

## - రెవెన్యూ సదస్సులో తహశీల్దార్‌కు ఎమ్మార్పీఎస్ నాయకుల వినతి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంతపురం రూరల్ మండలం కురుగుంట గ్రామపంచాయతీలో సర్వే నెం. 41/1,41/3లో ఎమ్మార్పీఎస్ కార్యకర్తలకు కేటాయించిన ఇల్లు స్థలాలకు కొలతలు వేసి హద్దులు చూపించాలని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బీసీ అర్ దాస్ ఆధ్వర్యంలో కురుగుంటలో గురువారం జరిగిన రెవెన్యూ సదస్సులో మండల తహసిల్దార్ మోహన్ కుమార్ కు ఎమ్మార్పీఎస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. బి సి ఆర్ దాస్ మాట్లాడుతూ ఇళ్లస్థలాల కు హద్దులు చూపించడంలో ఆలస్యమవుతుందని, త్వరితగతిన సమస్యను పరిష్కరిస్తే ఇళ్లస్థలాల్లో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణతో భూమి పూజ చేయించి ఆర్ డి టి సంస్థ ద్వారా ఎమ్మార్పీఎస్ కార్యకర్తలందరూ పక్క గృహాలు కట్టించుకుంటారని తెలిపారు. తాసిల్దార్ స్పందిస్తూ ఎమ్మార్పీఎస్ కార్యకర్తల భూమికి సంబంధించి సబ్ డివిజన్ మార్చడానికి రిపోర్ట్ పంపించామని, రిపోర్టు వస్తేనే సర్వే చేసి అద్దులు చూపిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు సీఎం నరసింహులు, డబ్బులు శ్రీరాములు, ఆది, రామంజి, మల్ల రాయుడు, రాము, శేఖర్, శివ, నాగమ్మ, దొడ్డప్ప, శాంతి, పద్మావతి, నారాయణస్వామి, గోపాల్, జయప్ప, లింగమయ్య, పెద్దలయ్య, సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

# యువకుడు బలవర్మణం

నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కే.పూలకుంట గ్రామానికి చెందిన యువకుడు హరి (37) ఇంట్లో ఎవరి లేని సమయం లో ఉరివేసుకొని మృతి చెందారని కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపారు. యువకుడు మృతికి గల వివరాలు తెలియాల్సి ఉంది. పోస్టుమార్టం నిమిత్తం భౌతిక కాయాన్ని కదిరి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# జూదరులు అరెస్ట్

అగళి మేజర్ న్యూస్: మండల పరిధిలోని బొమ్మరసనపల్లి గ్రామ పొలిమేరలో పేకాట జూదం ఆడుతున్న 9 మంది జూదరులను గురువారం ఎస్సై వీరేశ్ తన సిబ్బందితో వెళ్లి ప ట్టుకొని అరెస్టు చేసినట్లు ఎస్సై తెలిపారు. జూదం ఆడుతున్నట్లు విశ్వాసనీయ సమాచారం రావడంతో జూదరులను పట్టుకొని వీరి వద్ద నుంచి రూ.7100 నగదును,52 పేక ముక్కలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరచనున్నట్లు ఎస్సై వీరేష్ తెలిపారు. గ్రామాలలో పేకాట జూదం,మట్కా,కర్ణాటక మద్యం విక్రయాలు తదితర వాటిపై పోలీసులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని అట్టి వారి పేర్లను గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఎస్సై వీరేష్ తెలిపారు.

# కళ్ళుమరిలో సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ..

మడకశిర మేజర్ న్యూస్:మడకశిర మండల పరిధిలోగల కళ్ళుమరి గ్రామంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో.కురుబల ఆరాధ్య దైవమైన కనకదాసు విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ మరియు నూతన సీసీ రోడ్ల నిర్మాణం మొదలు పెట్టడం జరిగినది ఈ కార్యక్రమంలో కళ్ళుమరి సర్పంచ్ నాగరాజు,నరసన్న పెద్దమూర్తి, నారాయణగౌడ్,మాలేషప్ప, ,రామలింగప్ప,బసప్ప నాగభూషణం,అంజన్నప్ప, శివరాంస్వామి,శారదమ్మ,డీలర్ మధుసూదన్,కొండప్ప,ముని,కన్నేరప్ప, పాల్గొన్నారు.



# ఘనంగా అయ్యప్ప స్వామి మండల పూజ మహోత్సవం

హిందూపురం మేజర్ న్యూస్:- రూరల్ మండలం కిరికెర గ్రామ పంచాయతీ వినాయక నగర్ లో వెలసిన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో గురువారం అయ్యప్ప స్వామి 49వ మండల పూజ మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశేష జన సందోహం నడుమ వేదమంత్రాల తో శ్రీ అయ్యప్ప స్వామి మూల విరాట్ కి అభిషేకాలు,అర్చనలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి హోమం, సుబ్రహ్మణ్య స్వామి హోమం,బలిహరణ,అత్తల పూజ నిర్వహించారు. మాల ధరించిన అయ్యప్ప స్వామి భక్తాదులు ఎంతో భక్తి శ్రద్ధలతో స్వామి వారి భజన సంకీర్తనలతో కలశాలతో ఆలయ ప్రదర్శనగావించారు. సాయంత్రం అయ్యప్ప స్వామి భక్తాదులు భజన సంకీర్తనలతో స్వామివారిని గ్రామోత్సవ కార్యక్రమం నిర్వహించారు. శ్రీ అయ్యప్ప స్వామి మూల విరాట్ వారికి వివిధ రకాల పూలతో పాటు బంగారు ఆభరణాలతో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తాదులకు తీర్థప్రసాదాలు అన్న సంతర్పణం గావించారు. ఈ పూజ కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ బేవినహళ్లి ఆనంద్ కుమార్,వైఎస్ఆర్సిపి సీనియర్ నేత కొండూరు వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల పూజకు రూ. 10,000



విరాళం ఇచ్చిన బేవినహళ్లి ఆనంద్ కుమార్,దాతలు డిసి ఆంజనేయులు,మాజీ కౌన్సిలర్ నీలూరి వెంకటరాముడు లకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రెసిడెంట్ సడి యాప్పన్, ప్రధాన అర్చకులు కుమారస్వామి,గురు స్వామి జిటి శ్రీనివాసులు, గ్రామ సర్పంచ్ వైన్ భాగ్యమ్మ, కమిటీ సభ్యులు మదన గోపాల్ రెడ్డి, వై ఎన్ మూర్తి,భాగ్యలక్ష్మి , ఫైనాన్స్ సత్యనారాయణ,ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు,ఎస్ ప్రకాష్,ఎస్ ఆర్ మహేష్ కుమార్, జెసిబి సూర్యనారాయణ,మంజునాథ్ ,మల్లికార్జున,తరుణ్ పాల్గొన్నారు.

# పేదల కోసం నిత్యం పోరాడే పార్టీ సిపిఐ.. సాకే గంగాధర

## - నార్పలలో ఘనంగా సిపిఐ శత జయంతి ఉత్సవాల కార్యక్రమం

**నార్పల,మేజర్ న్యూస్** :నార్పల మండల కేంద్రంలోని పంచాయితీ కార్యాలయం ఆవరణంలో భారత కమ్యూనిస్టు పార్టీ శత జయంతి ఉత్సవాలలో భాగంగా సిపిఐ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సిపిఐ మండల కార్యదర్శి సాకే గంగాధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి 100 సంవత్స రాల పూర్తి చేసుకున్న సందర్భంగా జెండా ఆవిష్కరించడం ఎంతో ఆనందంగా ఉందని తెలియజేశారు. సిపిఐ నిరుపేదలకు, బడుగు, బలహీన వర్గాల వారికి,రైతులకు,కర్షకులకు, శ్రామికులకు అండగా నిలుస్తుందని తెలియజేశారు. పేదలకు ఇంటి స్థలాలు, పక్కాగృహాలు సాధన కోసం నిత్యం పోరాడుతుందని తెలియజేశారు. ప్రజా,రైతు పోరాటలలో ముందుండి నడుస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి చాపల రామంజి, సీనియర్




నాయకులు నాగరాజు,సుధాకర్, రైతు సంఘం మండల కార్యదర్శి లలితమ్మ, పెద్దక్క తిరుపతమ్మ,నారాయణప్ప,సూరి,రాజు,సంజీవ రాయుడు,ఎసు,అల్తాఫ్ ,వెంకట్రాముడు,చలపతి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కరెంటు చార్జీల బాదుడుపై వైస్సార్సీపీ పోరుబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

## - ఎంపీపీ కవిత సత్యనారాయణ



మడకశిర, మేజర్, న్యూస్ : రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వై. యస్. జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం జరిగే కరెంటు చార్జీల బాదుడుపై వైస్సార్సీపీ పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని మండల ఎంపీపీ కవిత సత్యనారాయణ గురువారం ఓ ప్రకటన లో తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన ఆరు నెలలకే కరెంట్ బిల్లులను పెంచి రాష్ట్రం లోని పేద ప్రజలను పీల్చి పిప్పి చేస్తోందని కూటమి ప్రభుత్వం పై మండిపడ్డారు. కావున పేద ప్రజలకు అండగా శుక్రవారం వైస్సార్సీపీ పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తూన్నామన్నారు. కావున మండల వైస్సార్సీపీ నాయకులు ,కార్యకర్తలు,వైస్సార్ కుటుంబసభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని మండల ఎంపీపీ కవిత సత్యనారాయణ నాయకులకు సూచించారు.

# నేషనల్ హ్యూమన్ రైట్స్ విఐపి మెంబర్, ఏపీ స్టేట్ ప్రెసిడెంట్‌గా వైఎం బాష



తాడిపత్రి మేజర్ న్యూస్: హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ ఆల్ ఇండియా ఆంధ్రప్రదేశ్ స్టేట్ ప్రెసిడెంట్ గా బాధ్యతలు స్వీకరిస్తున్న తాడిపత్రి పట్టణానికి చెందిన వైఎం భాషా నేషనల్ విఐపి మెంబర్ గా గురువారం ఎంపికైనట్లు ఆయన ఒక ప్రకటనలు తెలిపారు. ఈ సందర్భంగా బాధ్యతలు స్వీకరిస్తునందుకు.. అనంతపూర్ డిస్ట్రిక్ట్ మైనారిటీ వింగ్ ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్ మరియు మైనారిటీ వింగ్ టీం అందరి తరపున శుభాకాంక్షలు తెలియజేసినట్లు తెలిపారు.

# ఆకులేడులో వీర్ బాల్ దివస్ కార్యక్రమం



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలం ఆకులేడు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల ఆధ్వర్యంలో వీర్ బాల్ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు బిజేపి మండల అధ్యక్షులు ఓబిరెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ఓబి రెడ్డి మాట్లాడుతూ ఔరంగజేబు దురాగతాలకు ఎదురొడ్డి బలైన వీర బాలుల గురించి తెలియజేశారు. జిల్లా ఉపాధ్యక్షులు గంగాధర్ మాట్లాడుతూ పిల్లలలో ధైర్య, సాహసాలు పెరగాలంటే జోరావర్ సింగ్ , ఫతేసింగ్ వీర గాధ తెలుసు కోవాలని వారిలాగే ప్రతి ఒక్కరు ధైర్యంగా ఉంటూనే దేశం ధర్మం పట్ల బాధ్యతగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టి మోర్చా యువరాజ్, జిల్లా ఐటీ కన్వీనర్ గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్న సిడబ్ల్యూసి మెంబర్ రఘువీరారెడ్డి..

మడకశిర మేజర్ న్యూస్:కర్ణాటక లోని బెలగావిలో గురువారం రోజు జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశాల్లో పాల్గొన్న సి డబ్ల్యూ సి మెంబర్ రఘువీరారెడ్డి ఇతర కాంగ్రెస్ మాజీ మంత్రులు నాయకులు తదితరులు.





# ద్విచక్ర వాహనాల దొంగ అరెస్ట్

## - 12 ద్విచక్ర వాహనాలు స్వాధీనం

## - వివరాలను వెల్లడించిన డీఎస్పీ రవిబాబు

రాయదుర్గం, మేజర్ న్యూస్: రాయదుర్గం పట్టణం తో పాటు పరిసర ప్రాంతాల్లో ద్విచక్ర వాహనాల దొంగతనానికి పాల్పడిన వడ్డే సురేష్ ను అరెస్ట్ చేసినట్లు డీఎస్పీ రవిబాబు తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో గురువారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. ఈ మధ్య కాలంలో ద్విచక్ర వాహనాల చోరీలు అధికం కావడంతో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రూరల్ సీఐ వెంకటరమణ ఆధ్వర్యంలో ప్రత్యేక టీం ద్వారా నిఘా ఉంచి ద్విచక్ర వాహనాల దొంగను నేమకల్లు క్రాస్ వద్ద పట్టుకున్నట్టు డీఎస్పీ తెలిపారు. నిందితుడు కళ్యాణదుర్గం నియోజకవర్గం శెట్టూరు మండలం అడవి గొల్లపల్లి కి చెందిన వడ్డే సురేష్ (24) గా గుర్తించినట్లు తెలిపారు. అతడి నుండి 12 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఇది వరకే రాయదుర్గం నియోజకవర్గంలోని బొమ్మనహాళ్ పోలీస్ స్టేషన్ లో 3 కేసులు , కణేకల్లు , రాయదుర్గం , బళ్ళారి పోలీస్ స్టేషన్ లలో ఒక్కొక్కటి చొప్పున చోరీ కేసులు నమోదు అయినట్లు తెలిపారు. మిగిలిన వాహనాలు ఎవరివి అనేది గుర్తించాల్సి ఉందన్నారు. నిందితుడిని రాయదుర్గం కోర్టులో హాజరు పరచగా , కోర్టు రిమాండ్ విధించినట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ , రూరల్ సీఐ లు జయానాయక్, వెంకటరమణ , ఎస్ఐ నబీరసూల్ , బాలరాజు తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రైల్వే స్టేషన్లలో బ్యాటరీ కార్లను ఏర్పాటు చేయాలి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : హైదరాబాదులోని ఇండియన్ కార్పొరేషన్ కార్యాలయంలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనిల్ కుమార్ ను అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ , సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్ ,పెట్రోల్ బంక్ అసోసియేషన్ డీలర్స్ ప్రెసిడెంట్ సిఐపిడి ట్రెజరర్ చందులాల్ , జెడ్పి మాజీ ఫ్లోర్ లీడర్ నెమలివరం ఈశ్వరయ్య , రాధా స్టిల్స్ రాయలసీమ డిస్ట్రిబ్యూటర్స్ లక్ష్మీకాంత్ రెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనంతపురం, గుంతకల్లు, తాడిపత్రి ,ధర్మవరం, రైల్వేస్టేషన్లో వృద్ధులు, చంటి పిల్లల తల్లులు రైల్వేస్టేషన్లో ఆయా కోచ్ ల దగ్గరకు పోవుటకు అనుకూలమైన బ్యాటరీ కార్లను సిఎస్ఆర్ నిధుల నుండి సమకూర్చాలని కోరారు. దీనికి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సానుకూలంగా స్పందించి పై అధికారులతో స్పందించి తప్పకుండా మీరు చెప్పిన సమస్యను పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు.